



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com





సంపుటి : 12 సంచిక : 305 శుక్రవారం, ఏప్రిల్ 10, 2026, www.news9-india.com విశాఖపట్నం - హైదరాబాద్ పేజీలు - 12 వెల: 4/-



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిత్తూరు, ఏప్రిల్ 09:** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వా టిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉం దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...



## మావిగన్ పేరుతో మరో నాటకం

**ఇది చెబితేనే జనం నవ్వుకుంటున్నారు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**

**ఏలూరు, ఏప్రిల్ 09:**మావిగన్' పేరు ఎత్తితే జనం నవ్వుకుంటున్నారని హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై మిగతా2లో...

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**



2లో

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం





**21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం**

**జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి**

**విభజన కన్నా జగన్ వల్లనే ఏపి నష్టపోయింది**

**'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత**

**బాపట్ల, ఏప్రిల్ 09:** ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే మిగతా2లో...

# మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

**ఇప్పుడేమో మావిగన్ పేరుతో జోకర్‌గా మారారు**

**వైఎస్సార్ పేరు తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు**

**జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల**



**అమరావతి, ఏప్రిల్ 09:** వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 09:** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

# సోషల్ మీడియాకు కట్టడి ఉండాల్సిందే

## - మంత్రి నారా లోకేశ్ స్పష్టీకరణ



**అమరావతి, ఏప్రిల్ 09:** మారుతున్న కాలంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. దాని దుష్ప్రభావాల నుంచి భావి తరాలను కాపాడుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ బాధ్యత ప్రభుత్వంపైనా ఉందని నారా లోకేశ్ స్పష్టం చేశారు. పిల్లల డిజిటల్ భద్రత, మహిళల గౌరవంపై మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'పిల్లల మానసిక వికాసం దెబ్బతినకుండా ఉండేందుకు సోషల్ మీడియాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నారు. 13 నుంచి 16 ఏళ్ల వయసు పిల్లలకు కేవలం వారి ఎదుగుదలకు, మిగతా2లో...



## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

**- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత**

**- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స**

**అల్లూరి, ఏప్రిల్ 09:** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

# వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు

## - అమరావతి గురించి మాట్లాడుకోండి

**- అచ్చన్నాయుడు వ్యాఖ్యలు**

**- అహంకారపూరితం మండిపడ్డ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం, ఏప్రిల్ 09: వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నా రని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి

# వైఎస్ మరణం వేళ .. సిఎం పదవి కోసం ఎత్తులు

**ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ**

**బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు**

**ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**



2లో

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు. సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి నుంచి వచ్చే ఆదాయమే కాకుండా.. సముద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు. ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని... ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటే.. దాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు.

వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు

# వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు

(మొదటి పేజీ తరువాయి)

తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. గురువారం రాజధాని అమరావతిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకుని బొత్స తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. టీడీపీపై గతంలో మీరు ఏమన్నారో మర్చిపోయారా అంటూ అచ్చెన్నాయుడును ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత.. తాను, తన భార్య పావురాల గుట్టకు వెళ్లామని పేర్కొన్నారు. కావాలంటే రాజధాని అమరావతిపై మాట్లాడండి.. అంతేకానీ ఏమిటి ఈ మాటలు? అంటూ అచ్చెన్నాయుడిని బొత్స నిలదీశారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడతారు? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం ఇంత దిగజారుడా.. ఇదేమి రాజకీయం అంటూ సీఎం చంద్రబాబును బొత్స ప్రశ్నించారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు బాధాకరమన్నారు.ం

వైఎస్ మరణంపై అచ్చెన్నాయుడు దిగజారి విమర్శలు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స భావోద్వేగానికి గురయ్యారు.

వైఎస్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తన మంత్రి పదవితో అచ్చెన్న ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. జగన్‌పై రాజకీయ విమర్శలు ఎన్నైనా చేయండని.. వైఎస్ఆర్ మరణం ప్రస్తావన తీసుకురావడం అప్రస్తుతమని తెలిపారు. కావాలంటే పాత వీడియో క్లిప్పింగులు చూసుకోవచ్చన్నారు. మావిగన్ నచ్చకపోతే అమరావతే కావాలని చెప్పండని తెలిపారు.

# వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు

**అమరావతి,ఏప్రిల్ 09:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు. అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.బాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# మావిగన్ పేరుతో మరో నాటకం

(మొదటి పేజీ తరువాయి)

అక్కసుతో ఇలా చేస్తున్నారని, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోం మంత్రి విరుచుకుపడ్డారు. 'గత వైపీపీ హయాంలో కనీసం ఒక ఫైర్ ఇంజన్ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. తప్పు చేసిన వారి విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన లేని వాళ్ళు గతంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కోర్టుల నుంచి మొట్టికాయలు వేయించుకున్నారని తెలిపారు. విజ్ఞత కలిగిన నాయకులు మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అలాంటి తప్పులు చేయదలుచుకోలేదని హోం మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏదైనా చట్ట ప్రకారం చేయడమే తప్ప ఎక్కడా ఉదాసీనతగా వ్యవహరించదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. ఉదయం ఏలూరు చేరుకున్న హోం మంత్రికి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, రెడ్డి అప్పలనాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల 72 లక్షలతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని అనిత ప్రారంభించారు. ఆపై పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్ 09:** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్ట్రాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడమంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠిన ంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకో ర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# సోషల్ మీడియాకు కట్టడి ఉండాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

విద్యకు ఉపయోగపడే కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండేలా విధివిధానాలను రూపొందించాలి. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విద్వేషాలను చిమ్మేవారిని ఉపేక్షించేది లేదు. మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించినా, అశ్లీల లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న డిజిటల్ సేఫ్టీ చట్టాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ విధానాన్ని అమలు చేయాలి. పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరం చేయడం ఇప్పుడు అనివార్యం. వారి సృజనాత్మకతను కాపాడుతూనే, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని అన్నారు.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాయలసీమ రిజిస్ట్రార్‌కు హైకోర్టు షాక్

## వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహం

**అమరావతి, ఏప్రిల్ 09:** రాయలసీమ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహించింది. ఈ మేరకు బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గతంలో యూనివర్శిటీ విధుల నుంచి తమను తొలగించడంపై ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాల అమలులో యూనివర్శిటీ రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు నిర్లక్ష్యం వహించారు. 52 రోజులపాటు వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనిపై మరోసారి కోర్టును సదరు కాంట్రాక్టు ఉద్యోగులు ఆశ్రయించారు . తమకు 52 రోజుల జీతం కూడా ఇప్పించాలని విన్నవించారు. వాయిదాలకు రాకపోవడం, కోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జాప్యం చేసినందున రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడుపై బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది ధర్మాసనం. ఇప్పటికే యూనివర్శిటీలో పలు అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు సంచలనంగా మారాయి.

# బీసీల డిమాండ్ల సాధనకు ధర్మ దీక్ష

**- బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలిని ప్రసాద్**



**(న్యూస్9),ఏప్రిల్ 09,శ్రీకాకుళం:** బీసీల ఆమరణ నిరాహార దీక్ష విజయవంతం చేయండని, శ్రీకాకుళం బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలిని ప్రసాద్ అన్నారు. బీసీల న్యాయమైన హక్కుల సాధనకై భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్, ఏప్రిల్ 11 న మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం పూలే మండల్ భవన్ వేదికగా బీసీ ధర్మ దీక్ష పేరుతో చేపడుతున్న ఆమరణ నిరాహారదీక్షను, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కుటుంబ సభ్యులు విజయవంతం చెయ్యాలని భారత చైతన్య యువజన (బీసీవై) శ్రీకాకుళం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు, స్థానిక పెద్దపాడు రోడ్డు లో గల భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ కార్యాలయ కూడలిలో నిరసన వ్యక్తం చేస్తూ, విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలు, బీసీల సంక్షేమం కోసం చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయానికి వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రామచంద్ర యాదవ్ కఠోర దీక్షకు సిద్ధమయ్యారన్నారు. బీసీ సింహగర్జన సభలో ప్రభుత్వం ముందు ఉంచిన ఐదు కీలక డిమాండ్లపై ఇచ్చిన గడువు ముగిసినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హక్కుల సాధన కోసం రిలే నిరాహార దీక్షల్లో భాగంలో ఈ రోజు పార్టీ కార్యాలయ కూడలివద్ద, నిరసన కార్యక్రమాలు ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏప్రిల్ 11వ తేది నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్న ధర్మ దీక్షకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు, ప్రజాస్వామ్యవాదులు, సంఘీభావం తెలిపి, విజయవంతం చేయాలని కోరారు. ఇది కేవలం దీక్ష కాదని, బీసీల భవిష్యత్తు కోసం చారిత్రక పోరాటంమని ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జి బొడ్డ కృష్ణ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీల హక్కులు మా జన్మ హక్కు అని, బీసీ శక్తి దేశ శక్తి"అని, అన్ని వర్గాల బీసీలు ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాల్సిన ఐదు కీలక డిమాండ్లున్నాయని, బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" వెంటనే అమలు చేయాలని, అమరావతిలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, ఇతర అవసరాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలని, రాష్ట్రంలో శాస్త్రీయ ప్రాతిపదికన సమగ్ర కులగణన చేపట్టి, బీసీల కచ్చితమైన జనాభా లెక్కలను తేల్చాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ పిఎసి సభ్యురాలు కాయతి వెంకటరమణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలిని ప్రసాద్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఇన్చార్జ్ బొడ్డ కృష్ణారావు, ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ సేపన శ్రీనివాసరావు, ఢిల్లేశ్వరం, జిల్లా బీసీవై పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు .

## తలనీలాల వేలంపాటలో గోల్మాల్ !!???



**బ్రహ్మంగారిమఠం (న్యూస్9) ఏప్రిల్ 9** బ్రహ్మంగారి దేవాలయంలో తలనీలాలు సేకరించుటకై ఈరోజు వేసిన వేలంపాటలో కుమ్మకైన గ్రూపులు కొందరు గుత్తేదారులు సిండికేట్ గా మారి సిండికేట్ వద్దన్న వారిని బెదిరించడం గొడవకు దిగి కావాలని పోలీస్ స్టేషన్ లో పెట్టించి వారి పనిని పూర్తి చేసుకున్నారు అని ప్రజలు భక్తులు మాట్లాడుకోవడం కోసమరుపు, ఇందులో దేవాలయంలో పని చేయు అధికారులు కూడా కొందరు సహకరించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి

## యథేచ్ఛగా మట్టి తవ్వకాలు



**(న్యూస్9)09 ఏప్రిల్, శ్రీకాకుళం:** ఎచ్చెర్ల నియోజకవర్గం జిసిగడం మండలంలో పొగిరి పంచాయతీ పరిధిలో అక్రమ మట్టి ద్రవకాలు విపరీతంగా జరుగుతున్నవి. స్థానిక పంచాయతీ పెద్దలు ఈ త్రవ్వకాలను ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయంపై మీరు చేస్తున్నది తప్పు అని ఎవరైనా ప్రశ్నిస్తే మా ఊరు చెరువుని మట్టిని మా పొలాల్లో వేసుకుంటున్నామని చెప్తూ... రాత్రి వేళల్లో మట్టి మాఫియాగా వ్యాపారం చేసుకుంటున్నారు. అధికార పార్టీ వాళ్లమని జులుం ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ సెక్రటరీ మరియు అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యపై నియోజకవర్గ ఎమ్మెల్యే, మరియు జిల్లా అధికారులు స్పందించవలసిన అవసరం ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

# యూజేఎఫ్ కొత్త కార్యవర్గం ప్రకటన





**(న్యూస్9),ఏప్రిల్ 09, శ్రీకాకుళం:** ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ సామాజిక బాధ్యతగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఏపీ. ఎన్జీవో ఉపాధ్యక్షులు, సేల్స్ టాక్స్ అధికారి ఆర్. వేణుగోపాలరావు అన్నారు. గురువారం సాయంత్రం శ్రీకాకుళం ఎన్జీవో హోమ్ లో జరిగిన యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వాణి వినిపిస్తున్న యూజేఎఫ్ మరింత ఐలోపేతం కావాలని ఆకాంక్షించారు. యూజేఎఫ్ అధ్యక్షులు డా.ఎం.ఆర్. ఎన్. వర్మ మాట్లాడుతూ మేధావులు, నిపుణుల సూచనలు, సలహాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం సమగ్ర నివేదిక ను సంబంధిత అధికారులు, రాజకీయ ప్రముఖులకు అందజేయడం జరిగిందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వరరావు మాట్లాడుతూ యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై గొంతు వినిపించిన సందర్భాలను గుర్తు చేశారు. అనంతరం నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షునిగా చౌదరి సత్యనారాయణ, కార్యదర్శిగా బూడుమూరు శ్రీరాములనాయుడు, కోశాధికారిగా సిపాన సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులుగా పొన్నాడ రమణారావు, సహాయ కార్యదర్శిగా ఆరంగి సూర్య నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎంవి. మల్లేశ్వరరావు, యూజేఎఫ్ ప్రతినిధులు రాము,డి. హరనాథ్ పాల్గొన్నారు.

## జనాభా లెక్కల సేకరణ పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం

**బ్రహ్మంగారిమఠం(న్యూస్ 9) ఫిబ్రవరి 9:-** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా లెక్కల సేకరణపై మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని తహసిల్దార్ కార్తీక్,ఎంపీడీవో రామచంద్రారెడ్డి లు ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చేయవలసిన పనుల గురించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుభాషకు చిన్నయసూరి చేసిన సేవ అజరామరం అలాంటి వ్యక్తిని స్మరించుకోవడమంటే మాతృభాషను గౌరవించుకోవడమే'

**విజయవాడ:** తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి తెలుగు రచయిత, పండితులు పరవస్తు చిన్నయసూరి అనితరసాధ్యమైన కృషి చేశారని మండలి వేంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల అభిప్రాయపడ్డారు. అతని ప్రతి రచనలోనూ తార్కికత ఉంటుందని ఈ సందర్భంగా విక్రమ్ పూల అన్నారు.

విజయవాడ కేబీఎన్ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం, చెన్నపురి తెలుగు అకాడమి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'పరవస్తు చిన్నయసూరి వైదుష్యం' పేరిట నిర్వహించిన జాతీయ సదస్సులో మండలి వేంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యాకరణం లేని భాష చిల్లులు ఉన్న పడవలో ప్రయాణం చేయటమే అవుతుందని వివరించారు. వ్యాకరణం మీద పట్టు ఉంటే భాష మీద సాధికారత ఏర్పడుతుందని వివరించారు. చిన్నయసూరి రాసిన నీతిచంద్రికను మానవ జీవనగమన సూచికగా అభివర్ణించారు.

తెలుగు భాషకు వ్యవస్థీకృత రూపమిచ్చిన చిన్నయసూరి: వ్యాకరణ రచన ద్వారా తెలుగు భాషకు వ్యవస్థీకృత రూపం ఇచ్చిన ఘనత చిన్నయసూరికి దక్కుతుందని విక్రమ్ పూల అన్నారు. అర్చక ట్రైనింగ్ అకాడమి సంచాలకులు నంది వెలుగు ముక్తేశ్వరరావు మాట్లాడుతూ అనేక ఉద్యోగాల కోసం ప్రయత్నించిన చిన్నయసూరి చివరకు బ్రిటీషు మత బోధకులకు తెలుగు నేర్పించే ఉద్యోగ బాధ్యత తీసుకున్నారని వివరించారు. అయితే ఈ ప్రయత్నంలోనే బాలవ్యాకరణం, నీతిచంద్రిక గ్రంథాలను రచించారని గుర్తు చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ



ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి పరవస్తు చిన్నయసూరి కృషి చేశారని పేర్కొన్నారు.

తెలుగు భాషకు చిన్నయసూరి సేవ అజరామరం: చిన్నయ రచనల్లో ప్రతి నియమం వెనుక తార్కికత ఉంటుందని, చిన్నయసూరి తెలుగు వ్యాకరణానికి ఒక పద్ధతిని, క్రమాన్ని తీసుకువచ్చారని తెలియజేశారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నయసూరి తెలుగు భాషకు చేసిన సేవ అజరామరమనీ, అటువంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం అంటే మన మాతృభాషను మనం గౌరవించుకోవడమే అవుతుందన్నారు. తెలుగు భాషను తప్పులు లేకుండా రాయడం, చదవడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రెస్ అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్, హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, చెన్నై తెలుగు అకాడమి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ తూమాటి సంజీవరావు, మేరీస్ స్టెల్లా కళాశాల సంస్కృత విభాగాధిపతి డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. "ఈ ప్రపంచంలో విద్యార్థులంతా కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ లాంగ్వేజెస్?ల మీద దృష్టి పెడుతున్నారు కానీ మాతృభాష ప్రాధాన్యతనేది వారికి తెలియడం లేదు. ఏ విషయం నేర్చుకోవాలన్నా సరే దానికి ముందుగా ఆ విద్యార్థికి మాతృభాష అనేది కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థులంతా తెలుగు భాషను తప్పులు లేకుండా రాయడం, చదవడం నేర్చుకోవాలి". -డాక్టర్ జి.కృష్ణవేణి, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్

## 'మీ చేతగానితనమే' - పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల్ని నియంత్రించలేకపోవడం పోలీసుల చేతగానితనమేనంటూ హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్సార్సీపీ నేత సజ్జల భార్గవ్?రెడ్డి దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ సందర్భంగా హైకోర్టు పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టింది. "పోలీసులు నిద్రపోతున్నారు, పోస్టులు పెట్టేవాళ్లు రెచ్చిపోతున్నారు" అంటూ హైకోర్టు వ్యాఖ్యానించింది. 2029లో మీరు చేయబోయే విధ్వంసం కోసం ఎదురుచూస్తున్నాం అని ఫ్లెక్సీలు పెట్టారు అంటే వారికెంత ధైర్యం ఉండాలని నిలదీసింది. సీఎంను అవమానించడమంటే 5 కోట్ల మంది ప్రజల్ని అవమానించడం కాదా అని ప్రశ్నించింది. 2020లో హైకోర్టు జడ్జిలపై పోస్టుల కేసు సీబీఐకి అప్పగించినా ఫలితమే లేదంటూ న్యాయస్థానం అసంతృప్తిని వ్యక్తం చేసింది.సోషల్ మీడియాలో పేట్రేగిపోతున్నారు: పోలీసుల చేతకానితనం వల్లే సోషల్? మీడియాలో అసభ్య, అవమానకర పోస్టులు పెడుతూ పేట్రేగిపోతున్నారని హైకోర్టు మండిపడింది. "2029లో మీరు చేయబోయే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నాం" అని విజయవాడలో ఫ్లెక్సీ పెట్టాంటే వారికెంత ధైర్యం ఉండాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి కారణం పోలీసుల అసమర్థత కాదా అని హైకోర్టు నిలదీసింది.ఎవరిని విధ్వంసం చేస్తారు? రాష్ట్రాన్నా లేక రాష్ట్ర ప్రజలనా అంటూ హైకోర్టు ప్రశ్నించింది. ఉల్లంఘనలకు పాల్పడి ఇష్టమెచ్చినట్టు మాట్లాడాలన్నా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలన్నా భయపడేలా పోలీసుల చర్యలు ఉండాలని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో అసహ్య, అభ్యంతరకర పోస్టులను పోలీసులు సీరియస్?గా తీసుకోకపోవడం వల్లే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.పోలీసులు తీరు ఇలా ఉంటే ఎవరు భయపడతారని నిలదీసింది. పోలీసులు నిద్రపోతున్నారు కాబట్టే పోస్టులు పెట్టేవాళ్లు రెచ్చిపోతున్నారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించింది. ఇప్పటికే పోస్టులు పెట్టిన కేసుల్లో దర్యాప్తు సక్రమంగా పూర్తి చేసి, నిందితులను కోర్టు ముందు నిలబెడితే ఇంత ధైర్యం చేసేవాళ్లా అంటూ పోలీసులు, సీఐడీ తీరును ఉన్నత న్యాయస్థానం ఎండగట్టింది.కూడా పోస్టులు పెట్టే ధైర్యం వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.పోలీసులు తీరు ఇలా ఉంటే పోస్టులు పెట్టే అధికారం ఎవరికీ లేదు: సావకూడా పోస్టులు పెట్టే ధైర్యం వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.పోలీసులు తీరు ఇలా ఉంటే ాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా ముఖ్యమంత్రిని అవమానించడం అంటే 5 కోట్ల మంది ఆంధ్రులను అవమానించడం కాదా అంటూ హైకోర్టు నిలదీసింది. సిద్ధాంతపరంగా విభేదాలు ఉండొచ్చు కానీ వ్యక్తిగతంగా, కుటుంబసభ్యులను అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరికీ లేదని తేల్చిచెప్పింది.2020లో హైకోర్టు సిటింగ్ జడ్జిలపై తీవ్ర అభ్యంతరకర, ప్రతిష్ఠను దిగజార్చే పోస్టులు పెట్టారని గుర్తు చేసింది. ఈ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన ఫిర్యాదుతో కేసులు నమోదు చేసినా, దర్యాప్తును సీబీఐకి అప్పగించినా ఫలితమే లేదంది. పోలీకూడా పోస్టులు పెట్టే ధైర్యం వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.పోలీసులు తీరు ఇలా ఉంటే సులు, సీఐడీ, సీబీఐ ఏమీ చేయలేరనే ధైర్యంతోనే మళ్లీ మళ్లీ పోస్టులు పెడుతున్నారని హైకోర్టు ఆగ్రహించింది. జడ్జిలపై పోస్టులు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతమయ్యేది కాదని వ్యాఖ్యానించింది.మొదట్లోనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయకపోవడం పోలీసుల తప్పేనని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇమిగ్రేషన్ అధికారులు తనపై జారీ చేసిన లుకౌట్ సర్క్యులర్?ని రద్దు చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్రస్థాయిలో ఈ విధంగా స్పందించింది.పోలీసులు ఎప్పుడైనా నోటీసిచ్చి పిలిచారా?: కాలపరిమితి సహజంగా ఏడాది మాత్రమే ఉంటుందన్నారు. ఈ కేసులో 2024 నవంబర్ 8న ఎల్ఓసీ ఇచ్చారన్నారు. 2025 నవంబర్ 7తో దాని గడువు ముగిసిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ గురువారం (నిన్న) ఉత్తర్వులు ఇచ్చారు.

# విజయవాడ ఉగ్ర కుట్ర కేసు: ఇన్‌స్టా రీల్స్ వెనుక భయంకరమైన కోణం

**విజయవాడ :** విజయవాడ పోలీసులు ఛేదించిన అంతర్రాష్ట్ర ఉగ్రవాద ముఠా కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఓ సామాన్య గృహిణి.. ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ ఈ కుట్రలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు ఆరోపించడం సంచలనంగా మారింది .హైదరాబాద్‌లోని చంచల్‌గూడ ప్రాంతానికి చెందిన 38 ఏళ్ల సయీదా బేగం ఓ ఒంటరి తల్లి. ఆమె తన వృద్ధాప్య తల్లిదండ్రులు, చిన్న పిల్లవాడిని పోషించుకోవడానికి ఇళ్లలో పనిమనిషిగా పనిచేసేది. అయితే ఆమెకు సోషల్ మీడియాపై ఉన్న మక్కువతో ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం ప్రారంభించింది. వంటలు, టైలరింగ్ షాపుల ప్రమోషన్ల ద్వారా ఆమెకు సుమారు 38,000 మంది ఫాలోవర్స్ వచ్చారు. బయటకు చాలా ప్రశాంతంగా కనిపించే సయీదా బేగం.. ఫోన్లో మాత్రం విపరీతమైన కార్యకలాపాలు సాగించేదని పొరుగువారు చెబుతున్నారు.విజయవాడ పోలీసులు మార్చి 23న సయీదా బేగంతో పాటు మరో 11 మందిని అరెస్ట్ చేశారు. సయీదా బేగం ఆన్‌లైన్ గ్రూపుల ద్వారా యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించి.. వారిని నియామకం చేసేందుకు ప్రయత్నించిందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఇస్రార్ అహ్మద్, జాకీర్ నాయక్ వంటి బోధకుల వీడియోలను.. అలాగే ఐసిస్, అల్-ఖైదాకు సంబంధించిన విద్వేషపూరిత అంశాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. బీహార్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడిని కూడా ఆమె బుట్టలో వేసుకుని.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలకు పంపేందుకు ప్రయత్నించిందని దర్యాప్తులో తేలింది.తప్పుడు ప్రొఫైల్స్..



జిహాదీ ప్రచారంఏపీ పోలీసుల కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ సయీదా బేగం పాత్రపై లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఆమె డజన్ల కొద్దీ నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్స్ సృష్టించి, జిహాదీ సాహిత్యాన్ని పంపిణీ చేసిందని, విదేశాల్లో ఉన్న ఉగ్రవాద హ్యాండర్ల నంబర్లను గ్రూపుల్లో షేర్ చేసిందని అధికారులు వెల్లడించారు. విజయవాడకు చెందిన ఓ క్యాబ్ డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన తర్వాత అతడిచ్చిన సమాచారం ఆధారంగానే పోలీసులు సయీదా బేగంను పట్టుకున్నారు. వీరంతా ఒక విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షకూర్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు సమాచారం.న్యాయవాది, కుటుంబ సభ్యుల వాదన

అయితే సయీదా బేగం తరపు న్యాయవాది అబ్దుస్ సలీం ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. ఆమె ఎటువంటి గ్రూపులను సృష్టించలేదని, ఎవరో ఆమెను ఆ గ్రూపుల్లో చేర్చారని, దానికి ఆమెకు ఎటువంటి సంబంధం లేదని వాదిస్తున్నారు. ఆమె కుటుంబ సభ్యులు కూడా సయీదా బేగంకు నాలుగో తరగతి వరకే చదువు ఉందని, ఆమె కేవలం తన రీల్స్ ద్వారా డబ్బు సంపాదించుకునే ప్రయత్నం చేసిందే తప్ప ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనలేదని చెబుతున్నారు.

# ఏడ్చేసిన బొత్స-వైఎస్సార్ మృతిపై అచ్చెన్న వ్యాఖ్యలతో



**అమరావతి:** ఏపీలో కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్న రాజకీయంలో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇవాళ దివంగత వైఎస్సార్ పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా వైసీపీ సంబరాలు చేసుకుంటున్న తరుణంలో టీడీపీ మంత్రి అచ్చెన్నాయుడు వైఎస్సార్ మరణంజగన్ పాత్రపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. వీటిని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆ క్రమంలో తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు.

వైఎస్ఆర్ మరణానికి జగన్ మోహన్ రెడ్డి కారణమని గతంలో వ్యక్తమైన అనుమానాలు నేడు నిజమని నమ్మే పరిస్థితులు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. జగన్ నైజం చూస్తుంటే నాడు మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ చేసిన వ్యాఖ్యలు నిజమే అనిపిస్తోందన్నారు. వైఎస్ చనిపోయినప్పుడు, వివేకా చనిపోయినప్పుడు లాభం పొందిన వ్యక్తి జగన్ ఒక్కరే అన్నారు. పదవి కోసం జగన్ మోహన్ రెడ్డి సైకో మనస్తత్వంతో వ్యవహస్తున్నాడన్నారు. జగన్ కు ఇక అధికారం రాదని, ప్రజలకు ఆయన పిచ్చిచేష్టలు తెలిసిపోయాయంటూ వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలపై మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా స్పందించారు. వైఎస్ మరణం రోజున జగన్ విదేశాల్లో ఉన్నాడంటూ అచ్చెన్న చేసిన వ్యాఖ్యల్ని ఖండించారు. ఆ రోజు జరిగిన ఘటనలకు తానే ప్రత్యక్ష సాక్షిని అన్నారు. పార్టీలో ఉనికిని కాపాడుకునేందుకు అచ్చెన్న ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాజకీయాల కోసం ఇంతగా దిగజారాలా అని అచ్చెన్నాయుడిని ప్రశ్నించారు.

# మహిళా రిజర్వేషన్లు సరిపోవు.. వారికి అవీ ఇవ్వండి.. సాయిరెడ్డి షాకింగ్ డిమాండ్..



**అమరావతి:** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో కీలకంగా వ్యవహరించి అనంతరం పార్టీ అధికారం కోల్పోయాక , పదవులకు , రాజకీయాలకు దూరమైన మాజీ ఎంపీ విజ యసాయిరెడ్డి ప్రస్తుతం దేశోద్ధారణ పనుల్లో బిజీగా కనిపిస్తున్నారు. ఓవైపు వ్యవసాయం చేసుకుంటూ, మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు సలహాలు ఇస్తూ, ఇంకోవైపు అంతర్జాతీయ విషయాలపై తన అభిప్రాయాలు నిర్మొహమాటంగా వెల్లడిస్తూ సాయిరెడ్డి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు.ఇదే క్రమం లో విజయసాయిరెడ్డి.. కేంద్రం త్వరలో పాం ్లమెంట్ లో ప్రవేశపెట్టబోతున్న మహిళా రిజర్వేషన్ల బిల్లుపై స్పందించారు. ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ల బిల్లును అమలు చేసేందుకు వీలుగా కేంద్రం ఈ నెలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు సరిపోవంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా సాధికారత కోసం ఇంకేం చేయాలో రాజకీయ పార్టీలకు సూచించారు.లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు సీట్లు రిజర్వ్ చేయడమే కాకుండా, నమోదైన ప్రతి రాజకీయ పార్టీలోనూ నాయకత్వ పదవులలో మహిళలకు అధిక ప్రాతినిధ్యం ఉండేలా తప్పక చూడాల్సిన అవసరం ఉందని విజయసాయిరెడ్డి ఇవాళ ట్వీట్ చేశారు. పార్టీలలో మహిళలు నిర్ణయాధికార పాత్రలు పోషించి, ఎన్నికైన పదవుల్లోకి సజావుగా మారడానికి మెరుగ్గా సిద్ధపడినప్పుడే నిజమైన రాజకీయ సాధికారత సాధ్యమవుతుందని సాయిరెడ్డి వెల్లడించారు. అయితే ఈ ట్వీట్ ఆయన ఎవరిని ఉద్దేశించి పెట్టారో తెలియలేదు. గతంలో తాను పనిచేసిన వైసీపీలో ఒకప్పుడు విజయమ్మ గౌరవాధ్యక్షురాలిగా ఉన్నారు. అలాగే సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి ఇద్దరూ వ్యాపారాల్లో ఉన్నారు. వీరికి ఆయా పార్టీలు కీలక పదవులు ఇవ్వాలని సాయిరెడ్డి అన్న చర్చ మొదలైంది.

# "యుద్ధ చరిత్ర తిరగరాసిన ఇరాన్"-జనసేన నేత ప్రశంసలు..

**అమరావతి:** ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్దానికి నిన్న అనూహ్య పరిణామాల మధ్య తాత్కాలిక బ్రేక్ పడింది. రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అమెరికా-ఇరాన్ అంగీ ్రరించాయి. ఈ యుద్ధంలో ఇరాన్ అమెరికా ఆధిపత్యానికి, అహంకారానికి గండికొట్టడం ద్వారా తన సత్తా చాటుకుంది. చివరికి యు ద్ధంలో నుంచి బయటపడేందుకు ట్రంప్ తప్పనిసరై కాల్పుల విరమణ ప్రకటించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో యుద్ధంలో ఇరాన్ పోరాటపటిమపై జనసేన నేత ఒకరు ప్రశం సలు కురిపించారు.యుద్ధ చరిత్రను తిరగ రాసిన ఇరాన్..దేశ రక్షణకు ఐక్యతే అసలైన వజ్రాయుధం! అని నిరూపించిందంటూ జనసేన సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ ప్రశంసించారు. ఇవాళ చేసిన ట్వీట్ లో ఆయన.. ?2026లో ప్రపంచ అగ్రరాజ్యాలు జరిపిన మెరుపు దాడులను ఇరాన్ ఎదుర్కొన్న తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. 40 రోజుల పాటు సాగిన ఈ పోరాటంలో ఆ దేశం ప్రదర్శించిన ధైర్యసాహసాలు చరిత్రలో ఒక అర ుదైన ఘట్టంగా నిలిచిపోతాయన్నారు. ?భారీ వైమానిక దాడులు జరిగినప్పటికీ, క్షిపణులు, డ్రోన్ల సహాయంతో ఇరాన్ అచంచలమైన పట్టుదలతో దీటుగా స్పందిం ఒదన్నారు. 2026లో ప్రపంచ అగ్రరాజ్యాలు జరిపిన మెరుపు దాడులను ఇరాన్ ఎదుర్కొన్న తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. 40 రోజుల పాటు సాగిన ఈ పోరాటంలో ఆ దేశం ప్రదర్శించిన ధైర్యసాహసాలు చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా...హార్ముజ్ జలసంధిలో రవాణాను అడ్డుకోవడం ద్వారా, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఒక్కసారిగా పెరిగేలా చేసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం



చేయడంలో ఆ దేశం విజయం సాధించిందని బొలిశెట్టి తెలిపారు. ?చివరికి తన సొంత నిబంధనలతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా, అగ్రరాజ్యాల ముందు తన ఉనికిని మరియు శక్తిని చాటుకుందన్నారు. ? ఈ యుద్ధం ద్వారా మనం నేర్చుకోవలసిన నీతి ఏమిటంటే.. ఏ దేశానికైనా ఆయుధ సంపత్తి కంటే పౌరుల తెలిపారు.

# గ్యాస్ కష్టాలకు చెక్, ఇలా చేస్తే వెంటనే సిలిండర్ ప్రభుత్వం తాజా ఆదేశాలు



**అమరావతి:** గ్యాస్ కష్టాల వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం గ్యాస్ సరఫరాలో సమస్య లేదని చెబుతోంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం గ్యాస్ పంపిణీ ఎక్కువ సమయం తీసు కుంటోంది. బుకింగ్ నిబంధనలో చేసిన మా ర్పులతో బుక్ చేసి.. గ్యాస్ కోసం నిరీక్షిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది. దీంతో, ప్రభుత్వం కేంద్రం మార్గదర్శకాల మేరకు కీలక సూచనలు చేసింది. 5 కేజీల సిలిండర్లు.. కిరోసిన్ పంపిణీ పైన స్పష్టత ఇచ్చింది.రాష్ట్రంలో గ్యాస్ సరఫరా కొరతను తీర్చేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్రామాల్లో సిలిండర్ల డెలివరీ ఆల స్యంపై అధికారులను అప్రమత్తం చేస్తూ, ఎల్‌పీజీ ఏజెన్సీలతో నిత్యం సమీక్షించాలని ఆదేశించారు. గ్యాస్ కొరతను తగ్గించేందుకు త్వరలో 5 కిలోల సిలిండర్ల పంపిణీకి కేంద్రం సిద్ధమవుతోందని చెప్పారు. అవసరమైన ప్రాం తాల్లో కిరోసిన్ సరఫరా కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సరఫరాలో అవకతవకలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేం దం నిర్దేశించిన మార్గదర్శకా ల మేరకు 5 కిలోల సిలిండర్లు అవసరమైన వారికి వెంటనే అందేలా చూడాలని సూచించారు. ఇదే సమయంలో పాడేరు వంటి ప్రాంతాల్లో కిరోసిన్ అవసరం గుర్తించి పంపిణీకి వీలుగా వెంటనే చర్యలు తీసుకాలని నిర్దేశించారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కిరోసిన్ అవసరమో ఆ ప్రాంతాల్లో వెంటనే అందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.

# శాతవాహన, గోల్కొండ, గౌతమి ప్రయాణీకులకు బిగ్ అప్డేట్ కీలక మార్పులు

**అమరావతి:** రైల్వే అధికారులు కీలక ప్రకటన చేసారు. విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లోని రాయనపాడు రైల్వే యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా ఈ నెల 28వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 20రైళ్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. అదే సమయంలో మరి కొన్ని రైళ్లను రీషెడ్యూల్ చేయగా.. మరి కొన్ని రైళ్లను దారి మళ్లించారు. ఇక.. వేసవి రద్దీకి అనుగుణంగా పలు మా ర్గాల్లో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. రైళ్ల షెడ్యూల్ ను ప్రకటించారు.విజయవాడ-దువ్వాడ సెక్షన్‌లోని రాయనపాడు రైల్వే యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా ఈ నెల 28వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 20రైళ్ల పైన అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా మరో 10 రైళ్లను దారిమళ్లించడంతో



పాటు 2 రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు వివరించారు. రద్దు.. మా ర్పులు చేసిన వాటిల్లో సికింద్రాబాద్-విజ యవాడ- (శాతవాహన), గుంటూరు-సికిం ద్రాబాద్ (గోల్కొండ), విజయవాడ- భద్రాచలం (మెమో), విజయవాడ-డోర్నకల్ (మోమో), విశాఖపట్నం-మహబూబ్‌నగర్ (విశాఖ), కాకినాడ-లింగంపల్లి (గౌతమి), సంబల్‌పూర్-నాందేడ్ (నాగావళి), నాందేడ్-విశాఖపట్నం- సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉన్నాయని తెలిపారు. కాగా, వేసవి రద్దీకి అనుగుణంగా రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, కాచిగూడ-తిరుచానూరు, తిరుపతి- చర్లపల్లి, నాందేడ్-తిరు చానూరు, చర్లపల్లి-తిరుచానూరు, సికింద్రాబాద్-అనకాపల్లి, తిరుపతి-నరసా పూర్, నాందేడ్-ధర్మవరం, చర్లపల్లి-నరసా పూర్, కాకినాడ టౌన్- లింగంపల్లి, లిం గంపల్లి-కాకినాడ టౌన్, చర్లపల్లి-కాకినాడ టౌన్, జల్నా-తిరుచానూర్, చర్లపల్లి-అన కాపల్లి, సికింద్ రాబాద్-అనకాపల్లి, కాకినాడ టౌన్- మైసూర్, చర్లపల్లి- భువనేశ్వర్ న్యూ, తిరుపతి-పందార్‌పూర్, హైదరాబాద్-బెళగావి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతుంది. అదే విధంగా కొన్ని రైళ్ల సర్వీసులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, కాచిగూడ-తిరుచానూరు, తిరుపతి-చర్లపల్లి, నాందేడ్-తిరుచానూరు, చర్లపల్లి-తిరుచానూరు, సికింద్రాబాద్-అనకాపల్లి, తిరుపతి-నరసా పూర్, నాందేడ్-ధర్మవరం, చర్లపల్లి-నరసాపూర్, కాకినాడ టౌన్- లింగంపల్లి, లింగంపల్లి-కాకినాడ టౌన్, చర్లపల్లి-కాకినాడ టౌన్, జల్నా-తిరుచానూర్, చర్లపల్లి-అనకాపల్లి, సికింద్ రాబాద్-అనకాపల్లి, కాకినాడ టౌన్- మైసూర్, చర్లపల్లి- భువనేశ్వర్ న్యూ, తిరుపతి-పందార్‌పూర్, హైదరాబాద్-బెళగావి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతుంది. అదే విధంగా కొన్ని రైళ్ల సర్వీసులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# గ్రీష్మ పెళ్లి విషయంలో ట్విస్ట్, దాచాల్సింది ఏమీ లేదు

**అమరావతి:** తన వాగ్ధాటితో ప్రతిపక్షాన్ని రఫాడించే టీడీపీ ఫైర్ బ్రాండ్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ.. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమెకి శాసన మండలిలో స్థానం కల్పించారు. మహా నాడులో తొడగొట్టి వైరల్ అయి టీడీపీ అభిమానుల మనసు గెలుచుకున్న గ్రీష్మ మండలికి వెళుతున్నారంటే చాలా మంది సంబర పడ్డారు. టీడీపీ అధిష్టానం ఆమెపై పెట్టుకున్న నమ్మకాన్ని సైతం ఆమె నిలబెట్టుకుంటూ వస్తున్నారు. మండలిలో వైసీపీ విమర్శలకు గట్టిగానే బదులిస్తున్నారు.అయితే ఆమె రాజకీయం జీవితం గురించి చాలా మందికి తెలిసినప్పటికి ఆమె వ్యక్తిగతం జీవితం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. ముఖ్యంగా తన వివాహం గురించి స్వయంగా ఆమె ఒక పెద్ద రహస్యాన్ని బయటపెట్టేశారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గ్రీష్మ తన పర్సనల్ లైఫ్ గురించి చాలా ధైర్యంగా చెప్పుకొచ్చారు.. తనకు



ఇది రెండో వివాహమని, తన భర్త శ్రీనివాస్‌ను ఎలా కలుసుకున్నారో ఆమె ధైర్యంగా వివరించారు.తీవ్ర మానసిక వేదనలో ఉన్న సమయంలో..గ్రీష్మ తన పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడుతూ.. "నా భర్త పేరు శ్రీనివాస్. ఇది నా రెండో పెళ్లి. నేను ఇది చాలా స్పష్టంగా చెప్తున్నాను. ఎందుకంటే చాలా మంది జీవితం చాలా గ్లాసీగా ఉంటుందని అనుకుంటారు. 2013లో నాకు మొదటి వివాహం జరిగింది. నా మొదటి భర్త మంచి వ్యక్తి. అయితే, మా మొదటి కుమారుడు చనిపోయిన తర్వాత కుటుంబంలో ఇబ్బందులు చాలా పెరిగాయి. ఆ సమయంలో నేను బాగా మానసికంగా కుంగిపోయాను. జీవితంలో మళ్ళీ రిలేషన్షిప్స్ లోకి వెళ్లకూడదని, బ్రహ్మచారిణిలా ఉండిపోవాలని అనుకున్నాను. సద్గురు వంటి వారు చెప్పినట్లు యోగా, మెడిటేషన్ చేస్తూ ఉందామనుకున్న టైంలో.. శ్రీనివాస్ గారు నాకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమయ్యారు" అని చెప్పుకొచ్చారు.ఆ పరిచయం గురించి వివరిస్తూ.. "మేము ఒకరోజు కలిసినప్పుడు సుమారు 7 నుంచి 8 గంటల పాటు మనస్ఫూర్తిగా మాట్లాడుకున్నాం. కుల వ్యవస్థ, నేషనల్ పాలిటిక్స్, ఎకానమీ వంటి అంశాలపై చర్చించుకున్నాం. ఒక బీసీగా ఆయన అమెరికాలో కంపెనీ పెట్టినప్పుడు ఎదుర్కొన్న ఛాలెంజెస్..

# శ్రీకాకుళం తిరుపతి కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ ఆ రోజు నుంచే..

**శ్రీకాకుళం :** వాసులకు రైల్వే మరో గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి తిరుపతి వెళ్లి వెంకన్న దర్శనం చేసుకునేందుకు రెండు రైళ్లు మారాల్సిన పరిస్థితుల్లో ఉన్న ఉద్దానం ప్రజలకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో ఆ భాగ్యం దక్కబోతోంది. శ్రీకాకుళం రోడ్ నుంచి తిరుపతికి నేరుగా, రెగ్యులర్ గా ప్రయాణించే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ఈ నెల 13న రైల్వేశాఖ ప్రారంభించబోతోంది.హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ పేరుతో శ్రీకాకుళం రోడ్ నుంచి తిరుపతికి వారానికోసారి ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలు అందుబాటులోకి రానుంది. ఈ రైలు ప్రతీ ఆదివారం తిరుపతి నుంచి బయలుదేరి సోమవారం శ్రీకాకుళం చేరుకుంటుంది. అలాగే ప్రతీ సోమవారం శ్రీకాకుళం నుంచి బయలుదేరి ఇదే రైలు తిరిగి మంగళవారం తిరుపతికి చేరుకుంటుంది. దీని వల్ల శ్రీకాకుళం ప్రయాణికులు ఇకపై విశాఖ వెళ్లి తిరుపతి రైలు ఎక్కాల్సిన అవసరం ఉండదు.శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది. 75 ఏళ్లలో జిల్లా చరిత్ర లో తొలిసారిగా శ్రీకాకుళం నుండి



తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమవుతోంది. 17439/40 హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం తిరుపతి నుండి, ప్రతి సోమవారం శ్రీకాకుళం నుండి నడుస్తూ భక్తులకు ఎంతో... ఈ కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ కోసం చొరవ చూపిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంతోషంగా ఈ విషయాన్ని ఎక్స్ లో పంచుకున్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందని, 75 ఏళ్లలో జిల్లా చరిత్ర లో తొలిసారిగా శ్రీకాకుళం నుండి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమవుతోందని ఆయన తెలిపారు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
ఏప్రిల్ 10, 2026



# తమిళనాడు విజేతను తేల్చేసిన ఏబీపీ సర్వే ఎవరికెన్ని సీట్లంటే..

**తమిళనాడు:**తమిళనాడు అసెంబ్లీకి ఈ నెల 23న జరగబోయే ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకున్న వేళ ఓటర్ల నాడిని తెలుసుకునేందుకు పలు సర్వే సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఇదే క్రమంలో జాతీయ మీడియా సంస్థ ఏబీపీ ఛానల్ తమిళనాడులో ఓటర్ల నాడిపై నిర్వహించిన తాజా సర్వే ఫలితాలను ఇవాళ వెల్లడించింది. ఇందులో ఆశ్చర్యకరంగా తమిళనాడులో హోరాహోరీ పోరేమీ లేదని తేలిపోయింది. ఏకపక్షంగానే ఎన్నికలు జరగబోతున్నాయని సర్వేలో తేలింది. తమిళనాడులో ఏబీపీ నిర్వహించిన తాజా సర్వేలో అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధిస్తుందని తేలింది. రాష్ట్రంలోని 234 సీట్లలో డీఎంకే కూటమి 172 నుంచి 179 సీట్లు గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉందని వెల్లడైంది. అలాగే విపక్ష అన్నాడీఎంకే కూటమి కేవలం 50-58 సీట్లు మాత్రమే గెల్చుకుందని తేలింది. చివరిగా విజయ్ పార్టీ టీవీకే కు కేవలం 4-6 సీట్లు లభించే అవకాశం ఉందని సర్వేలో తెలిపారు.



2019 లోక్‌సభ ఎన్నికల నుంచి డీఎంకే సాధిస్తున్న నిలకడైన ఎన్నికల విజయాలకు నిదర్శనంగా ఈ ఫలితాలు ఉన్నాయి. ఆ పార్టీ యొక్క బలమైన సంక్షేమ పథకాలు, కూటమి నిర్మాణం ఇప్పటికీ దానికి అనుకూలంగా పనిచేస్తున్నాయని సర్వే తెలిపింది.
దీని ముందు అన్నాడీఎంకే-బీజేపీ కూటమి నిలవడం కష్టమని ఏబీపీ సర్వేలో తేలింది. అలాగే కొత్త పార్టీ టీవీకే పట్ల కూడా ఓటర్ల మొగ్గు కనిపించడం లేదని ఏబీపీ సర్వే స్పష్టం చేసింది. దీంతో విజయ్ కు తొలి ఎన్నికల్లోనే నిరాశ తప్పేలా లేదు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో వెలువడిన ఈ సర్వే రాష్ట్రంలో డీఎంకే కూటమి
హవాను మరోసారి
వెల్లడి ంచింది.

# కోమాలో ఉన్న భర్త వీర్యం కోసం ఆ మహిళ ఏం చేసిందంటే..

**న్యూఢిల్లీ :**కోమాలో ఉన్న భర్త వీర్యం కోసం ఆ మహిళ కీలక నిర్ణయం తీసుకుంది. తన భర్త వీర్యం కావాలంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన భర్త వీర్యంతో బిడ్డను కనాలని కోరుకుంటున్నట్లు కోర్టుకు వివరించింది ఆ మహిళ. ఆ మహిళ భర్త 2025 మార్చి నుంచి కోమాలో ఉన్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతడు ప్రస్తుతం లైఫ్ సపోర్ట్ పై ఉన్నాడు. అయితే ఈ మేరకు అతడి భార్య ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన భర్త వీర్యం కావాలని ఆ వీర్యంతో భవిష్యత్తులో తాను బిడ్డను కనాలని కోరుకుంటున్నట్లు పిటిషన్ లో వివరించింది.
ఇదే విషయంపై ఆ మహిళ తరఫు న్యాయవాది అర్జిత్ గౌర్ మాట్లాడుతూ.. తన భర్త వీర్యాన్ని భద్రపరచాలని కోరుతూ ఆ మహిళ పిటిషన్ దాఖలు చేశారని అన్నారు. దీనిపై కోర్టు వెంటనే జోక్యం చేసుకుని ఆదేశాలు జారీ చేయాలని లేదంటే ఆ వీర్యం శాంపుల్ వృథా అయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దాంతో తన భర్త వీర్యంతో బిడ్డను కనాలనుకున్న ఆమె కోరిక తీరకుండా ఉంటుందని అర్జిత్ గౌర్ స్పష్టం చేశారు.అలాగే పిటిషన్ లో ఆ మహిళ




పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రస్తుతం తన భర్త ఉన్న కండీషన్ లో వీర్యం సేకరణ సురక్షితమా..? కాదా..? అని నిర్ధారించేందుకు మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని పిటిషనర్ ప్రతిపాదనలు చేశారు. అలాగే సర్జికల్ విధానంలో వీర్యాన్ని నేరుగా టెస్టికల్స్ నుంచి ఫైన్ నీడిల్ సాయంతో సేకరించాలని ఐవీఎఫ్ ఎక్స్ పర్ట్ డాక్టర్ శివాని సచ్ దేవ్ సూచనలు చేశారు. మైనస్ 196 డిగ్రీ సెల్సియస్ వద్ద ఈ వీర్యాన్ని చిన్న చిన్న వయాల్స్ లో భద్రపరచాలని అన్నారు. పేషంట్ కోమాలో ఉన్నప్పటికీ అతని వీర్యం క్వాలిటీలో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు.అయితే 2021 లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. వీర్యాన్ని సేకరించేందుకు భార్యాభర్తల ఇద్దరి అనుమతి కావాల్సి ఉంటుంది. ముందస్తు ఆమోదం ఉంటే మరణించిన భర్త నుంచి కూడా వీర్యం సేకరించవచ్చు. కానీ ఈ కేసు ఆ

# క్యూట్ వెల్కమ్.. మురిసిపోయిన ఓటర్లు

**న్యూఢిల్లీ :**సాధారణంగా పోలింగ్ కేంద్రం అనగానే క్యూ లైన్లు, పోలీసులు, గంభీరమైన వాతావరణం గుర్తొస్తుంది. కానీ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఓటర్లను దేవుళ్లుగా భావిస్తూ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వినూత్న సౌకర్యాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ప్రజాస్వామ్య పండుగలో టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో పుదుచ్చేరి ఎన్నికలు నిరూపించాయి.గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే, బౌలేవార్డ్‌లోని వి.వో. చిదంబరనార్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లకు ఒక వింత అనుభవం ఎదురైంది. అక్కడ ఒక అందమైన రోబో చేతిలో పూల ట్రే పట్టుకుని ఓటర్లకు సాదర స్వాగతం పలికింది. దాని పేరే 'నీలా'.'రోబో మిర్రర్' అనే సంస్థ రూపొందించిన ఈ 'నీలా' రోబోట్, పోలింగ్ కేంద్రం వద్ద ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించింది. కేవలం బొమ్మలా నిలబడటమే కాకుండా, ఓటర్లను పలకరిస్తూ.. "పోలింగ్ కేంద్రానికి స్వాగతం.. నేను మీ ఎన్నికల సహాయ రోబోను. దయచేసి క్యూలో వెళ్ళండి, మీ ఓటర్ కార్డు సిద్ధంగా ఉంచుకోండి" అంటూ స్పష్టమైన వాయిస్‌తో సూచనలు అందించింది.



ఒకటి కంటే ఎక్కువ భాషల్లో మాట్లాడగలిగే సామర్థ్యం ఉండటంతో స్థానిక ఓటర్లు అవాక్కయ్యారు.కోయంబత్తూర్‌కు చెందిన రోబో మిర్రర్ ప్రతినిధి కౌశిక్ తెలిపిన వివరాల ప్రకారం.. నీలా అనేది ఒక ఈవెంట్-ఆధారిత రోబోట్. పెళ్లిళ్లు, సభలు, ఎన్నికల వంటి కార్యక్రమాల కోసం దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ముందుగానే ప్రోగ్రామ్ చేసిన వాయిస్ సిస్టమ్ ద్వారా ఇది ప్రజలతో కమ్యూనికేట్ చేస్తుంది. ఈ రోబో ఉనికి వల్ల ముఖ్యంగా వృద్ధులు, మొదటిసారి ఓటు వేసే యువతలో ఉత్సాహం కనిపించింది.వృద్ధులకు, యువతకు చీవవశ్రీఖ పెద్ద సాయం..సాధారణంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఉండే గందరగోళం నీలా వల్ల చాలా వరకు తగ్గింది. ఎటు వెళ్లాలి? ఏం చేయాలి? అని కంగారు పడేవారికి ఈ రోబో మార్గనిర్దేశం చేయడంతో ప్రక్రియ సులభంగా మారింది. "ఓటు వేయడానికి వస్తే ఒక రోబో మమ్మల్ని పలకరించడం చాలా కొత్తగా, సరదాగా ఉంది" అని ఓటర్లు ముచ్చటపడ్డారు.ఎన్నికల ప్రక్రియ అనేది కేవలం ఓటు వేయడమే కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా ఇలాంటి ఆధునిక ఆవిష్కరణలను కూడా ఆహ్వానించాలని పుదుచ్చేరి ఎన్నికల అధికారులు భావించారు. సంప్రదాయ పద్ధతులకు టెక్నాలజీ తోడైతే పనులు ఎంత వేగంగా, ఆకర్షణీయంగా జరుగుతాయో 'నీలా' నిరూపించింది.

కీళూర్‌లో స్వాతంత్ర్య చరిత్ర దర్శనం..
మంగలం అసెంబ్లీ నియోజకవర్గంలోని కీళూర్ ప్రభుత్వ మధ్య పాఠశాలను ఒక ప్రత్యేకమైన 'మోడల్ పోలింగ్ కేంద్రం'గా తీర్చిదిద్దారు. లోపలికి వెళ్లగానే తమిళ సంస్కృతిని ప్రతిబింబించే కళారూపాలు ఓటర్లను కట్టిపడేశాయి. పూర్వపు పాండిచ్చేరి స్వాతంత్ర్య పోరాట చరిత్రను వివరించే ఫ్లెక్సీ బోర్డులను ఇక్కడ ఏర్పాటు చేశారు. పర్యావరణ హిత వస్తువులతో అలంకరించిన ఈ కేంద్రం ఓటర్లకు ఒక విహారయాత్రకు వెళ్లిన అనుభూతిని ఇచ్చింది.

# జాక్ పాట్ కొట్టిన భారత్.. భారీగా బయటపడ్డ చమురు నిక్షేపాలు.. 19 బావుల్లో..




**ఇరాన్ :**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. ఇరాన్- అమెరికా మధ్య కాల్పుల విరమణ జరిగినప్పటికీ అక్కడి పరిస్థితి యుద్ధ వాతావరణాన్నే తలపిస్తోంది. లెబనాన్ పై ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఈ దాడులపై ఆగ్రహం వ్యక్తంచేసిన ఇరాన్ హర్మూజ్ జలసంధిని మరోసారి మూసేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ప్రపంచ దేశాలకు భారీ షాక్ తగిలింది. హోర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసి వేసిన నేపథ్యంలో అక్కడి వరకూ వెళ్లిన నౌకలను తిరిగి బలవంతంగా వెనక్కు మరలిస్తున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడిస్తున్నాయి.
పరిస్థితి ఇలానే కొనసాగితే భవిష్యత్తులో భారత్ లోనూ చమురు సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు అయితే దేశ ప్రజలకు సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం చెబుతోంది. కానీ భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో భారత్ కు జాక్ పాట్ తగిలింది. దేశంలోనే అత్యధికంగా
పెట్రోలియం లభ్యమయ్యే రాష్ట్రంగా పేరుగాంచిన రాజస్థాన్ లో భారీగా చమురు నిక్షేపాలు బయట పడ్డాయి. 19 బావుల ద్వారా రోజూ దాదాపు 1,202 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం.

# దేశంలోని ఈ అడవుల్లో పర్యటిస్తే మాటల్లో చెప్పలేని అనుభూతి..

**న్యూఢిల్లీ :**భారత్ లో ఎన్నో పర్యటక ప్రాంతాలు ఉన్నాయి. కొండలు, కోనలు, చారిత్రక కట్టడాలు, జలపాతాలు, అడవులు, నేషనల్ పార్కులు, హిమాలయ పర్వతాల నుంచి కన్యాకుమారి వరకు అలాగే రాజస్థాన్ అడవుల నుంచి కేరళ అందాల వరకూ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయి. అందుకే మన దేశాన్ని సందరి ్శంచేందుకు ప్రపంచ దేశాల నుంచి టూరిస్టులు క్యూ కడుతుంటారు. ఇక్కడి ఆచారాలు, సంప్ర దాయాలు చూసి ఆశ్చర్యపోతుంటారు.అయితే మనదేశంలో కొన్ని అటవీ ప్రాంతాల్లో సంద ్శస్తే మనసుకు హాయిగా అనిపిస్తుంది. ఇక్కడి ప్రకృతి అందాలు ఎన్ని టెన్షన్లు ఉన్నా ఇట్టే మరిచిపోయేలా చేయిస్తుంది. మరి ఆ పర్యటక ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయి. వాటి వివరాలు ఇక్కడ చూద్దాం..



ఇందులో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది కేరళలోని నీలగిరి పార్కు. దీన్ని సైలెంట్ వ్యాలీ నేషనల్ పార్క్ అని పిలు స్తుంటారు.ఇక్కడ దట్టమైన అడవి, ఆకాశాన్ని తాకేలా చెట్లు ఉండి భూమికి కవచంలా కనిపి స్తుంటాయి. ఈ అడవి అందమైన అరుదైన మొక్కలకు నిలయంగా ఉంటుంది. ముఖ్యంగా ఇక్కడ లయన్ టెయిల్డ్ మకాక్ లు చాలా ఫేమస్.. ఇవి ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా కనిపించవు. అందుకే వీటి సంరక్షణ ఇక్కడ చాలా ప్రాధాన్యం. ఇక ఈ అడవిని 1984లో జాతీయ ఉద్యానవనంగా ప్రకటించారు. ఆ తర్వాత 1985 నుంచి పర్యాటకులను సందర్శనకు అనుమతిస్తున్నారు. ఈ అందమైన అడవి మధ్య నేచర్ వాక్ అద్భుతమైన అనుభూతిని కలగిస్తుంది.అలాగే బుక్సా టైగర్ రిజర్వ్ దేశంలో చాలా పేరుగాంచింది. ఇది పశ్చిమ బెంగాల్ లో ఉంటుంది. ఈ అటవీ దిగువ ప్రాంతంలో సాల్ చెట్లు విస్తారంగా ఉండి పర్యటకులను కనువిందు చేస్తుంటాయి. అలాగే అటవీ ఎగువ ప్రాంతంలో దట్టమైన చెట్లతో నిండి చీకటిగా ఉంటుంది. ఇక ఈ అడవిలో ఏనుగులు, పులులు, చిరుతలు, హార్న్ బిల్ లు, అలాగే అనేక రకాల కనిపిస్తుంటాయి.

# క్షణాల్లో మనిషిని 'జాంబీ'గా మార్చే డ్రగ్... భారత్‌లోకి ఎంట్రీ


**చండీగఢ్:**ఇండియాలోని ప్రధాన నగరాల్లో 'జాంబీ డ్రగ్' కలకలం రేపుతోంది. ఇటీవల బెంగళూరు, చండీగఢ్ నగరాల్లో కొంతమంది వ్యక్తులు రోడ్లపై ఎటువంటి స్పందన లేకుండా, విగ్ర హాల్లా గంటల తరబడి నిలబడి ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ దృశ్యాలు చూస్తుంటే హాలీవుడ్ సినిమాల్లోని 'జాంబీలు' గుర్తుకు వస్తున్నాయని నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బెంగళూరులోని బాగలూరు ప్రాంతంలో ఒక యువకుడు నడిరోడ్డుపై నిశ్చలంగా నిలబడి ఉన్న వీడియో ఈ భయాలను మరింత పెంచింది.ఐటీ హబ్ బెంగళూరులో ఓ యువకుడికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. నగరంలోని బాగలూరు ప్రాంతంలో ఉన్న నిట్టె కాలేజీ సమీపంలో ఓ యు వకుడు గంటల తరబడి స్పృహ లేని వాడిలా, ఒకే చోట నిశ్చలంగా నిలబడి ఉండటం అందరినీ భయాందోళనకు గురిచేస్తోంది. చుట్టూ ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో, అచ్చం ఒక 'జాంబీ' లాగా అతను ప్రవర్తిస్తున్న తీరు ఇప్పుడు సిలికాన్ సిటీలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ వీడియోను షేర్ చేసిన నెటిజన్లు.. బెంగళూరులోకి అత్యంత



ప్రమాదకరమైన 'జాంబీ డ్రగ్' ప్రవేశించిందని కామెంట్లు చేస్తున్నారు. ఈ డ్రగ్ తీసుకున్న వారు తమ శరీర నియంత్రణ కోల్పోయి, స్పందన లేకుండా ఒకే భంగిమలో ఉండిపోతారు. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దీనిని శాస్త్రీయంగా 'క్సైలాజైన్' అని పిలుస్తారు. ఇది నిజానికి పశువులకు ఇచ్చే ఓ ట్రాం క్విలైజర్ (మత్తుమందు). దీనిని హెరాయిన్ లేదా ఫెంటానిల్ వంటి ఇతర ప్రమాదకరమైన మాదకద్రవ్యాలతో కలిపి తీసుకున్నప్పుడు మనుషులు తమ నియంత్రణ కోల్పోతారు. దీని ప్రభావంతో శ్వాస తీసుకోవడం కష్టమవ్వడమే కాకుండా.. విపరీతమైన మత్తులోకి వెళ్లిపోయి గంటల తరబడి స్పృహ లేకుండా ఒకే చోట నిలబడిపోతారు. అందుకే దీనికి 'జాంబీ డ్రగ్' అనే పేరు వచ్చింది .తీవ్రమైన ఆరోగ్య ముప్పు
ఈ డ్రగ్ వల్ల కలిగే అనర్థాలు చాలా భయంకరంగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిని వాడటం వల్ల చర్మంపై కుళ్లినట్లుగా పుండ్లు ఏర్పడతాయని.. అవి త్వరగా నయం కాక శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అన్నిటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే.. సాధారణంగా డ్రగ్స్ ఓవర్ డోస్ అయినప్పుడు ఇచ్చే 'నలోక్సోన్' అనే మందు ఈ క్సైలాజైన్‌పై పనిచేయదు. దీనివల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.ప్రజలు, అధికారులు అప్రమత్తంఈ వరుస ఘటనలు భారతదేశంలోకి కొత్త రకమైన సింథటిక్ డ్రగ్స్ ప్రవేశించాయనే అనుమానాలను బలపరుస్తున్నాయి. ఆరోగ్య శాఖ అధికారులు ఈ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక వార్తలను నమ్మి భయపడవద్దని, అదే సమయంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువత ఈ వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# వినలేని డ్రైవర్.. అంధురాలైన యువతి. నిశ్శబ్ద ప్రయాణంలో మానవత్వం

**న్యూఢిల్లీ :**గ్రేల్‌మేకర్ ఇన్నోవేషన్స్ సహ-వ్యవస్థాపకురాలు ఐశ్వర్య టీవీ పిళ్లై ఇటీవలే తనకు ఎదురైన ఒక అపురూపమైన ప్రయాణ అనుభవాన్ని పంచుకున్నారు. అది ఒక సాధారణ ఉబెర్ రైడ్ కావాల్సింది. కానీ, అక్కడ ఒక చిన్న సమస్య ఉంది. ఐశ్వర్యకి చూపు 10 శాతం మాత్రమే కనిపిస్తుంది. ఆమెను తీసుకెళ్లాల్సిన డ్రైవర్ వినికిడి లోపం ఉన్న వ్యక్తి. "వినలేని డ్రైవర్, చూడలేని ప్రయాణీకురాలు.. ఈ ప్రయాణం ఎలా సాగుతుంది?" అన్న సందేహం మొదట ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసింది. కానీ, ఆ నిశ్శబ్ద ప్రయాణంలో ఆమె ఒక అద్భుతమైన పాఠాన్ని నేర్చుకున్నారు.క్యాబ్ బుక్ చేశాక డ్రైవర్‌కు వినికిడి లోపం ఉందని మెసేజ్ వచ్చింది. "నేను అంధురాలిని కదా..



మమ్మల్ని మేము ఎలా అర్థం చేసుకోగలం?" అన్న ఆలోచనతో మొదట రైడ్ క్యాన్సిల్ చేయాలనుకున్నారు ఐశ్వర్య. కానీ, భయం కంటే ఆసక్తి ఆమెను ముందుకు నడిపించింది. "చూద్దాం ఏం జరుగుతుందో.." అనుకుంటూ ఆమె ఆ క్యాబ్ ఎక్కారు. మాటలు లేని చోట ఆమె తన స్మార్ట్‌ఫోన్‌ను కమ్యూనికేషన్ ఆయుధంగా మార్చుకున్నారు. వన్-టైమ్ పాస్‌వర్డ్ నుంచి ప్రతి చిన్న సూచనను ఆమె మెసేజ్ రూపంలో డ్రైవర్‌కు పంపారు. ( ఓ మిషన్ సాయంతో ఫోన్ లోని చిన్న అక్షరాలను చూడగలరు)మాటలు లేకపోయినా, డ్రైవర్ ఆమె అవసరాలను చిటికెలో అర్థం చేసుకున్నారు. ముఖ్యంగా అంధురాలు కావడంతో, గమ్యస్థానానికి చేరుకున్నాక "దగ్గరలో ఎక్కడో దింపేస్తే" ఆమె ఇబ్బంది పడుతుందని ఐశ్వర్య భయపడ్డారు. అందుకే "నన్ను సరిగ్గా గేటు ముందే దింపండి" అని సందేశం పంపారు. డ్రైవర్ ఆ సందేశాన్ని చదువుకుని, ఆమె కోరుకున్న చోటే కారును నిలిపారు. కానీ, ముగిసిపోలేదు.

# మెంతికూర కట్ట రూ.600. రేటు చూసి మహిళ షాక్

**న్యూఢిల్లీ :**భారతదేశంలో మెంతి కూర కట్ట అంటే కేవలం పది రూపాయలు.. మహా అయితే ఇరవై రూపాయలు. కానీ అమెరికాలో ఉన్న భారతీయులకు మాత్రం అది అక్షరాలా ఒక లగ్జరీ ఐటమ్‌లా మారిపోయింది. ఇటీవలే ఒక భారతీయ మహిళ అమెరికాలోని ఓ సూపర్ మార్కెట్‌లో మెంతి కూర కొన్న అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. అక్కడ ఒక చిన్న మెంతి కూర కట్ట ధర ఏకంగా 7 డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ. 600) ఉండటాన్ని చూసి ఆమె అవాక్కయ్యారు.
నెటిజన్ల మధ్య మొదలైన 'ప్రైస్ వార్'..ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్ల మధ్య పెద్ద చర్చ మొదలైంది. కొందరు ఈ రేట్ల వ్యత్యాసాన్ని చూసి ఆశ్చర్యపోతుంటే,



మరికొందరు ఆమెను ట్రోల్ చేయడం ప్రారంభించారు. "డాలర్లలో సంపాదిస్తూ.. రూపాయల్లో లెక్కలు వేయడం ఏంటి?" అని కొందరు ప్రశ్నిస్తుంటే.. "ఇంత ధర పెట్టి మెంతి కూర కొనడం కంటే ఇండియాకు వచ్చేయడం మంచిది" అని మరికొందరు ఉచిత సలహాలు ఇస్తున్నారు.భారత్‌తో పోలిస్తే అమెరికాలో ఆకుకూరల ధరలు ఇంత భారీగా ఉండటానికి ప్రధాన కారణాలు ఉన్నాయి:
రవాణా - నిల్వ: మెంతి కూర వంటి ఆకుకూరలు త్వరగా పాడైపోతాయి. వాటిని ఫామ్ హౌస్‌ల నుండి సూపర్ మార్కెట్లకు తరలించడానికి కోల్డ్ స్టోరేజ్- ప్రత్యేక రవాణా సౌకర్యాలు అవసరం.ప్యాకేజింగ్: అమెరికాలో ప్రతి వస్తువును శుభ్రం చేసి, ప్యాకేజింగ్ చేసి విక్రయిస్తారు. దీనికి అయ్యే లేబర్ కాస్ట్ చాలా ఎక్కువ.డిమాండ్ - సరఫరా: భారత్‌లో మెంతి కూర విరివిగా పండుతుంది. కానీ అమెరికాలో ఇది కేవలం భారతీయులు లేదా ఏషియన్లు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మాత్రమే దొరుకుతుంది. డిమాండ్ తక్కువగా ఉండి, రవాణా ఖర్చు పెరగడం వల్ల రేట్లు ఇలా ఆకాశాన్ని తాకుతున్నాయి.ఆర్థిక నిపుణుల ఒక వ్యక్తి గంటకు వేతనంతో సమానం.

# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్




అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.
ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు. ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు. బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ఐటి యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈులను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు. రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.
ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.
మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స ఉన్నాయి

# చార్మినార్ వద్ద రోహింగ్యాలు తమ జెండా ఎగరవేశారా..?






రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది. రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది. రోహింగ్యాల అంశం మన దేశంలో ఎప్పుడూ వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. రోహింగ్యా ముస్లింలు మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే మయన్మార్‌లో వారికి సరైన గుర్తింపు లేదు. శతాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటూనే వస్తున్నారు. 1982 నుంచి వారికి మయన్మార్ పౌరసత్వం లభించలేదు. దీంతో మయన్మార్‌లో వారికి ప్రాథమిక హక్కులు, రక్షణ లభించలేదు. ఈ నేపథ్యంలో మయన్మార్ వీడి ఇతర దేశాలలో తలదాచుకోడానికి రోహింగ్యాలు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మయన్మార్‌లోని రఖైన్‌లో భారీ హింస తర్వాత.. 2027 ఆగస్టు నుంచి రోహింగ్యాల వలస ప్రారంభమైంది. మయన్మార్‌ను వీడి లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారత్ సహా పొరుగు దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మనదేశంలో సుమారుగా 40,000 మంది రోహింగ్యాలు జమ్మూ, హైదరాబాద్ , ఢిల్లీలలో ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే వారికి ఇక్కడ ఎలాంటి పత్రాలు కూడా లేవు.
క్లెయిమ్ ఏంటీ?అయితే హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించారంటూ నెట్టింట వీడియో వైరల్ అవుతోంది. "హైదరాబాద్ లో రోహింగ్యాలు! ఇది ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఫలక్‌నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు. మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియె జెండా...! ఎవరేం పీకలేరు!" అంటూ ఓ వ్యక్తి జెండా ఎగరేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. దీనికి తోడు మరికొన్ని పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్యాప్షన్స్ ద్వారా వైరల్ వీడియోలో ఉన్నది రోహింగ్యా ముస్లింలు అనే వాదనను నెట్టింట ప్రచారం చేస్తున్నారు. అసలు నిజమేంటి?అయితే వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. వైరల్ వీడియోలోని వ్యక్తి రోహింగ్యా జెండా లేదా బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించలేదు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాలస్తీనా జెండాను ప్రదర్శించాడు.
ఎలా తెలిసిందంటే?వైరల్ వీడియో కీ ఫ్రేములను గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు .. ఆ వీడియోను షేర్ చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టులు కనిపించాయి. 'ఏష్ట్రవ శ్రీశీర్ ఎవఘ్నుఎవ శీట 90o' అనే ్రాతీశీఎవంంఱశీఅ, టైటిల్‌తో వీడియో పబ్లిష్ చేశారు. అలాగే 2025, ఫిబ్రవరి 15న ఫేస్‌బుక్ పోస్టులో అదే వీడియోను షేర్ చేశారు. " మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో, పాలస్తీనియన్ జెండాలు కనిపించాయి. భారతదేశ జెండాలు కనిపించలేదు. ఈ అసమానత కొన్ని విలువల గురించిన ప్రశ్నలను లేవనెత్తుతోంది అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. హాన్స్ ఇండియాలో ప్రచురించిన కథనం ప్రకారం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 2024 సెప్టెంబర్‌లో నిర్వహించారు. మర్కజీ మిలాద్ జూలూస్ కమిటీ ఓల్డ్ సిటీలో ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు.
మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియోలో రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ఎగురవేశారనే వాదన తప్పుదోవ పట్టించేది. ఆ వ్యక్తి ఊపిన జెండా పాలస్తీనా జెండా అని రోహింగ్యాలకు చెందినది కాదని తేలింది.
దీని ప్రకారం హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర రోహింగ్యా వర్గానికి చెందిన వ్యక్తులు బంగ్లాదేశ్ జెండాను ఊపారన్న వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తి పాలస్తీనా జెండాను ప్రదర్శిస్తే.. దానిని రోహింగ్యాల జెండా అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా ధ్రువీకరిస్తున్నాం.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్



ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది. గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది. శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ. మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు. సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్నం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పోలోమని వెళ్లిపోతారు. ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు. సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారాక గానీ, అసలు బురబురలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్‌లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.
**ఆఫ్ గ్రిడ్ :** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటున్నారు. చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? - ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే
**ప్యాషన్ :** హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.
**క్విట్‌కేషన్** : వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.
**రోడ్ ట్రిప్స్** : రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లులో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.
**సెట్ జెట్టింగ్** : సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.
అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

# తోబుట్టువులు

**(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా)**

దేవుడు ఇచ్చిన ప్రసాదం వలె..
కన్నీళ్ల జన్యువులను పంచుకొని..
పేగుబంధాలను పెనవేసుకొని..
రక్త సంబంధాలను పేనుకొని..
జీవితకాల ప్రాణ మిత్రుల వలె..
చెట్టుకు వేరు, చేపకు నీరు వలె..
జీవితాంతం నేనున్నాను అంటూ..
ఆపదలో ఆత్మీయ నేస్తంగా..
తన కోసం నిత్యం ప్రార్థనలు చేస్తూ..
భవనాన్ని నిలిపే గట్టి పిల్లర్ల వలె...
నీ రక్తానికి నా రుధిర ధారలంటూ..
నీ కష్టాన్ని నేను మోస్తానంటూ..
నీ వేడుకలో భాగమవుతానంటూ..
నీ బాధలో నా కళ్లు చెరువులవుతూ..
కుటుంబానికి పవిత్రతను ఆపాదిస్తూ..
అమ్మనాన్నలకు గర్వకారణంగా నిలుస్తూ..
పోరుగింటి వారికి ఈర్ష్యాజనకంగా..
తమకు అపురూప గర్వకారణంగా..
నిలుస్తాయి తోబుట్టువుల బంధాలు
పవిత్ర ప్రేమలకు అవే నిలువెత్తు సాక్షాలు !

మధుపాళీ

# మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ జీవో 65 ప్రకారం జీతాలు చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు**



**పటాన్ చెరు** :మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ జీవో 65 ప్రకారం 16600 జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంద్రేశం మున్సిపల్ ఏర్పడి దాదాపు పది నెలలు కావస్తున్న మున్సిపల్ జీవో ప్రకారము కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కాలంలో తీసుకుంటున్న వేతనాలతోనే మున్సిపల్ అధికారులు సరిపెడుతున్నారని ఆరోపించారు. వచ్చే 9,500తోనే మున్సిపల్ కార్మికులు కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఈ వేతనాలు కూడా ప్రతి నెల 10వ తేదీలోపు చెల్లించకుండా మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి నెల ఆరవ తేదీ లోపు మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా సంబంధిత కమిషనర్ చర్యలు చేపట్టడంతోపాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంద్రేశం మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ఊహించడమేమిటని ప్రశ్నించారు. ఐడి కార్డులు, సబ్బులు నూనెలు ఇతర చట్టపరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, బచ్చుగూడెం వార్డు పరిధిలో గత మూడు నెలల క్రితం అర్జున్, చిన్న కంజర్ల వార్డు పరిధిలో ఖదీర్ ఎలక్ట్రిషన్ కార్మికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇప్పటివరకు వారికి రావలసిన ఇన్సూరెన్స్ డబ్బులను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు చనిపోయిన సందర్భంలో చావు కార్యక్రమాలకు 30 వేల రూపాయలు ఇచ్చే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికుల పక్షాన ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంద్రేశం కమిటీ అధ్యక్షులు పోచయ్య, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్, సుధాకర్, ఆంజనేయులు, వెంకటేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.





**ఏలూరు జిల్లా**

:జంగారెడ్డిగూడెం.మండే ఎండలు, వడగాడ్పుల నేపథ్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం ఒక మంచి పరిణామం అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో గురువారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. ప్రయాణికులు, పాదచారులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ మండల కూటమి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# సంపన్నకారి తో వ్యాపారవేత్తలు కండి ఎమ్మెల్యే రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సేర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన సంపన్న కారీ పథకం ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించగలదని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చింతలపూడి తాలూకా ప్రత్యేక అధికారి సుబ్బారావు మరియు వెలుగు సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. సంపన్నకారి పథకం ద్వారా ఎంపిక కాబడిన మహిళలకు 12 నుండి 15 లక్షల వరకు గ్రాంట్ రూపంలో లేదా నాలుగు లక్షల వరకు స్వల్ప వడ్డీ పై రుణ సహాయం పొందవచ్చునని ఈ పథకాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక సాలంబన పొందాలని రసం కుమార్ పిలుపునిచ్చారు.మేరకు నియోజవర్గం లోని నాలుగు మండలాల నుండి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.

# టిడిపి పార్టీ నాయకులు బో ల్లిన.పుల్లారావు సతీమణి అనారోగ్యని కి గురైన సంగతి తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించన ఎమ్మెల్యే రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా**

లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పుల్లారావు సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు రోషన్ కుమార్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. పుల్లారావు సతీమణి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని రావడంతో వారి గృహానికి వెళ్లి ఆమె ఆరోగ్యం గురించి తెల్సుకున్నారు,ఆమె త్వరగా కోలుకొని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు.

# భారత్‌లో హోమియోపతి వైద్యానికి ఆదరణ

**(10 ఏప్రిల్ "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" సందర్భంగా)**

ప్రజారోగ్య పరిరక్షణలో హోమియోపతి వైద్య విధానాలను వ్యాప్తి చేయడానికి, హోమియో వైద్య అభివృద్ధికి, సవాళ్లను అధిగమించడానికి, సాధారణం ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌న "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" నిర్వహించకపోవడం ఆనవాయితీగా మారింది. హోమియో వైద్య వ్యవస్థాపకుడు, పితామహుడు అయిన డా క్రిస్టియన్ శామ్యూల్ హానిమాన్ జన్మదినం 10 ఏప్రిల్ 1755 సందర్భంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. ప్రకృతి ప్రసాదించే మొక్కలు, ఖనిజాలు, జంతువుల నుంచి సేకరించిన ఔషధాలతో వ్యాధులకు హోమియో చికిత్సలు చేస్తారు. హోమియోపతి వైద్య విధానానికి ప్రధాన సూత్రంగా "లైక్ లౌస్ లైక్" అనే భావాన్ని తీసుకుంటారు. హోమియోపతి అనగా హోమియో (ఒకే రకమైన), పతోస్ (వ్యాధి) అనే గ్రీక్ భాష అర్థాలు ఉన్నాయి.

భారతంలో హోమియోపతికి ప్రజాదరణ:

హోమియోపతి వైద్య విధానం భారతంలో 1973లో ప్రభుత్వ గుర్తింపుతో బహుళ ప్రచారం పొందడం, 2014 తర్వాత అల్లోపతి వైద్యంతో పాటు "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ యోగా, నాచురోపతి, హోమియోపతి)" అంత్రికడత్వ శాఖను ప్రారంభించి హోమియో వైద్య విధానానికి పట్టం కట్టడం జరిగింది. శరీర వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తూ వ్యాధి మూలాలను కనుగొని ఔషధ చికిత్సను చేయడం, ఎలాంటి ఔషధ దుష్ప్రభావాలు లేకుండా ఉండడం హోమియో ప్రత్యేకతగా తీసుకోవాలి. మన దేశంలో అనేక అనేక హోమియో వైద్య కళాశాలలు, హోమియో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతున్నది. హోమియోపతి వైద్యం ద్వారా చర్మ, జీర్ణకోశ, ఎలర్జీ, మైగ్రెయిన్, మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, నీరసం, రుతుస్రావం ముందు అనారోగ్యం, దీర్ఘకాలిక అలసట, అస్తమా, వినికిడి రోగాలు, బిపీ, జలుబు లాంటి వ్యాధులకు సమర్థవంతంగా చికిత్సలు చేస్తారు. దేశవ్యాప్తంగా 100 మిలియన్ల ప్రజలు హోమియో చికిత్సలు పొందుతుండగా, 2 లక్షల హోమియో డాక్టర్లు సేవలు అందిస్తూ, ప్రతి ఏట 12,000 మంది వైద్యులు హోమియో రంగంలోకి అడుగిడుతున్నారు.

ప్రపంచ హోమియో దినం రోజుల హోమియో వైద్య శిబిరాలు, సెమినార్లు, సింపోజియాలు, కార్యశాలలు, హోమియో వైద్యులను సన్మానంచడం లాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2026 ఇతివృత్తంగా "హోమియోపతితో సామరస్యం - హద్దులు దాటి వైద్యం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. సహజమైన, సరళమైన, సురక్షితమైన, ప్రభావితమైన హోమియోపతితో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా రోగం మూలలను కనుగొని స్వస్థత చేకూర్చుతున్న ప్రపంచ హోమియోపతి వైద్యులకు, హోమియో వైద్యం పొందుతున్న రోగులకు ప్రపంచ హోమియోపతి దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# తోబుట్టువులు - దేవుడిచ్చిన ఆత్మీయ రక్త సంబంధీకులు

**(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా)**

డిజిటల్ యుగంలో మానవ సంబంధాలు పునర్నిర్వహించబడుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీ కల్చర్ పెరుగుతున్నది. నాడు "ఇద్దరు లేదా ముగ్గురు బిడ్డలను కనండి" అన్న కుటుంబ నియంత్రణ నినాదం నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు" అనే దుస్థితికి చేరడం చూస్తున్నాం. వివాహ బంధం, మంగళ సూత్రం భారమని తలిచి డేటింగ్, సహజీవన సంసారులు, సిచువేషన్‌షిప్ సంబంధాలు పెరిగాయి. సింగిల్ పేరెంట్ సంస్కృతి ఫ్యాషన్ అయిపోతున్నది. ఒక్క సంతానమే తల్లితండ్రులకు భారం అయిపోతున్నది. కుటుంబం అంటే అమ్మ నాన్నతో పాటు ఒక అబ్బాయి లేదా అమ్మాయి మాత్రమే అయిపోతున్నారు. ఈ ఏఐ యుగపు కుటుంబాల్లో ఇద్దరు లేదా అంత కన్న ఎక్కువ సంతానం ఉండడం అరుదైపోతున్నది. నేడు తోబుట్టువులు ఉన్న కుటుంబాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. తోబుట్టువులు ఉన్న కుటుంబాలు పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉండడం, తోబుట్టువుల మధ్య రక్త సంబంధం పెనవేసుకుపోవడం, ఒకరినొకరు ప్రాణాలకు మిన్నగా త్యాగగుణంతో జీవించడం చూస్తున్నాం. అదే విధంగా ఒక వయస్సు దాటిన పిదప తోబుట్టువుల మధ్య రక్త సంబంధాలు రక్తపాతం వరకు కూడా వెళ్లడం చూస్తున్నాం.

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ ప్రాధాన్యం:

తోబుట్టువుల మధ్య పవిత్ర రక్త సంబంధం ఉండడం, ఒరకినొకరు ప్రేమగా చూసుకోవడం, సోదరికి సోదరుడు జీవిత కాల రక్షకుడిగా ఉండడం లాంటి విషయాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌లన "అంతర్జాతీయ లేదా ప్రపంచ లేదా జాతీయ తోబుట్టువుల దినం (నేషనల్ లేదా వరల్డ్ సిబ్లింగ్స్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ నాన్న తర్వాత అతి ప్రేమ కలిగిన ఆత్మీయ బంధువులుగా తోబుట్టువులు నిలుస్తున్నారు. హిందూ సమాజం సోదరసోదరీమణుల మధ్య రక్త సంబంధ విలువను తెలుపులకు "రక్షాబంధన్" లేదా "రాఖీ పండుగ"ను తోబుట్టువుల దినం మరో రూపంలో పవిత్రంగా నిర్వహించుకుంటున్నాం. చిన్నతనంలో సోదరి సున్నితమైన ప్రేమను రుచి చూడని సోదరుడు, నేనున్నాననే అనంత ధైర్య రక్షణ గొడుగు పట్టే సోదరుడి తెగువ చూడని సోదరి ఉండదు.

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ చరిత్ర:

1995లో తన సోదరుడు, సోదరిని చిన్న వయస్సులోనే కోల్పోయిన అమెరికన్ "క్లాడియా ఇవర్ట్" తన సోదరి లిసెట్టె పుట్టిన రోజున 10 ఏప్రిల్‌న "తోబుట్టువుల దినం ఫేండేషన్" ఏర్పరిచి తోబుట్టువుల దినం జరుపుకోవడం ప్రారంభించాడు. అనంతరం అమెరికాలో ఒబామా చొరవతో "జాతీయ తోబుట్టువుల దినం", తర్వాత 1998 నుంచి ఐరాస నేతృత్వంలో "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" పాటించుట కొనసాగుతున్నది.వయస్సు పెరగడంతో పాటు ప్రాధాన్యాలు, చదువుల మార్గాలు, వివాహాలు జరగడం, ఉద్యోగ ఉపాధుల పేరుతో విడివిడిగా వేరు వేరు ప్రాంతాల్లో జీవించడం కొనసాగుతూనే అనువంశిక ఆస్తి తగాదాలతో గొడవలు పడడం లాంటి అవాంఛనీయ విభేదాలు కూడా పొడచూపడం తరుచుగా గమనిస్తున్నాం.

తోబుట్టువుల అపురూప రక్త సంబంధం:

శరీరంలో కాళ్లు సోదరులను, చేతులు సోదరీమణులను పోలి ఉంటాయి. అమితమైన ప్రేమలు కలిగిన తోబుట్టువులు ఉన్న ఇల్లు బలమైన మానవ రక్త సంబంధాలు కొలువైన కోవెలగా నిలుస్తున్నది. మన మనస్తత్వం అణువణువున తెలిసిన వ్యక్తులుగా తోబుట్టువులు నిలుస్తారు. భార్యాభర్తల బంధాలను పోలిన బంధాలుగా తోబుట్టువుల సంబంధాలు నిలుస్తున్నాయి. మనం ఏ వయస్సులో ఉన్నా చిన్నతనపు రోజులను గుర్తు చేసే వారు తోబుట్టువులు మాత్రమే. సోదరి లేని సోదరుడి జీవితం ప్రేమలు కొరవడిన యాంత్రిక జీవితంగా నిలుస్తుంది. సోదరికి జీవితకాల హీరో సోదరుడు మాత్రమే. జీవితాంతం మన గురించి మంచిని ఆలోచించే వ్యక్తులుగా తోబుట్టువులు మాత్రమే నిలుస్తారు. సోదరుడికి చిన్న నొప్పి తగిలినా సోదరి కళ్లు కుళాయి వలె కన్నీళ్ల వరదలు పారిస్తుంది. తోబుట్టువులు అత్యుత్తమ స్నేహితులుగా లేదా శత్రువులుగా ఉండడం చూస్తున్నాం.

అంతర్జాతీయ తోబుట్టువుల దినం వేడుకలు:

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల్లో ప్రతి కుటుంబంలో సోదరసోదరీమణులు కలిసి సంతోషంగా గడపడం, వారి మధ్య పవిత్ర బంధాన్ని వ్యక్తం చేసుకోవడం, స్వల్ప విబేధాలను పరిష్కరించుకోవడం, రక్త సంబంధాల విలువను అవగాహన పర్చడం, తోబుట్టువులు అందరు కలిసి తమ వయస్సును మరిచి బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడపడం, కుటుంబ సభ్యులు పిక్నిక్ రూపంలో బయటకు వెళ్లి గడపడం, ఆటపట్టించిన సందర్భాలను నెమరు వేసుకోవడం, తమ పవిత్ర బంధాన్ని జీవితాంతం కొనసాగించడానికి ప్రతిన బూనడం, తోబుట్టువులు కలిసి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సన్మానించుకోవడం, తోబుట్టువులు తమ విభేదాలను మరిచి తిరిగి ఏకం అయ్యే రోజుగా మార్చుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

జన్యువులను పంచుకొని పుట్టిన తోబుట్టువులు జీవితకాల ప్రేమలను పంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. పొడ చూపిన స్వల్ప విభేదాలను పరిష్కరించుకుంటూ రక్త సంబంధ బలాన్ని ప్రదర్శించాలి. తోబుట్టువుల దినం ఆనందాల విందులు పంచి పెట్టే వేడుకలుగా మారాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# 40-రోజుల యుద్ధ విధ్వంసం - యుద్ధ చరిత్రను తిరగరాస్తున్న ఇరాన్

28 ఫిబ్రవరి 2026 రోజున ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయోతుల్లా అలీ ఖమేనీ హత్యతో ప్రారంభమైన అమెరికా/ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధం చూస్తుండగానే 40 రోజులకు చేరింది. అమెరికా-ఇజ్రాయిల్ దళాల "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" మిలిటరీ దాడులకు ఇరాన్ తగు సమాధానాలు ఇస్తున్నది. చావనైనా చేస్తాం కాని ఓటమి అంగీకరించమంటూ ఇరాన్ ప్రకటనను కుమ్మరిస్తున్నది. యుద్ధ చరిత్రను ఇరాన్ తిరగరాస్తున్నది. తమ దేశ రక్షణకు ఐక్యతే అసలైన ఆయుధం, హార్మోజ్ జలసంధి వజ్రాయుధం అని రుజువు చేస్తున్నది.

ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా ట్రంప్ :

యుద్ధ ముగింపు దిశగా అమెరికా ప్రయత్నాలు జరుగుతున్నా ఇజ్రాయిల్ దాడులు మాత్రం ఆగడం లేదు. ఇరాన్ ప్రతిఘటన ప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. అమెరికన్ ట్రంప్‌కు చల్లచెమటలు పడుతున్నాయి. పిల్లిని ఎలుక తరుముతుంది. పామును కప్ప కరుస్తానంటోంది. మానసిక రోగి టెంపరి ట్రంప్ క్షణక్షణ ప్రకటన ప్రపంచ మానవాళిని తికమక పెడుతున్నాయి. ట్రంప్ అత్యాధునిక ఆయుధాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల యుద్ధనీతి ముందు వెలవెలబోతున్నాయి. వేల కొద్ది జనులు ప్రాణాలు కోల్పోయారు. పౌర సమాజం నేల మట్టం అవుతున్నది. పాకిస్థాన్ - చైనా మధ్యవర్తిత్వాలతో జరుగుతున్న 15 - రోజుల కాల్పుల విరమణ ప్రకటనలు పూర్తిగా కార్యరూపం దాల్చడం లేదు. హార్మోజ్ జల సంధి గేట్లు తెరవలేదు. ట్రంప్ మానసిక వైకల్యంతో చేస్తున్న అర్థంపర్థం లేని మాటల తూటాలు తుస్సుమంటున్నాయి. అమెరికాలో 60 శాతానికి పైగా ప్రజలు ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారింది డొనాల్డ్ ట్రంప్ సైనిక ప్రభుత్వం. 10 - సూత్రాల ఆధారంగా తాత్కాలిక యుద్ధ ముగింపు ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

'సూపర్ వార్ క్రిమినల్'గా ట్రంప్ :

"సూపర్ వార్ క్రిమినల్"గా డొనాల్డ్ ట్రంప్ రుజువు చేసుకుంటున్నాడు. అమెరికా ఆధిపత్యానికి, అహంకారానికి అడ్డుకట్ట పడుతున్నది. పిల్లిని గదిలో బంధించి కొడితే ఏం అవుతుందో నేడు ప్రపంచానికి తెలుస్తున్నది. ఎదురు తిరిగిన పిల్లి తెగువ ఖరీదు అర్థం అవుతున్నది. అగ్రరాజ్యం కాళ్ల బేరానికి రాక తప్పడం లేదు. ఇరాన్ పోరాట పటిమ రాబోయే యుద్ధాలకు గీటురాయిగా నిలుస్తున్నది. అమెరికా-ఇజ్రాయిల్ భారీ వైమానిక దాడులకు ధీటైన సమాధానంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు బుద్ధి చెబుతున్నాయి. హార్మోజ్ జలసంధిని మూసివేసి అమెరికాకు ఊపిరాడకుండా చేయడంలో ఇరాన్ సఫలీకృతం అవుతున్నది. ఇప్పటి వరకు అమెరికా-ఇజ్రాయిల్ 3,000లకు పైగా దాడులు, ఇరాన్ 1,500లకు పైగా దాడులు చేశాయి. ఈ యుద్ధ మైదానంలో ఇప్పటి వరకు 15 దేశాలకు చెందిన 3,800 మరణాలు మానవాళికి కంట్ నీరు తెస్తున్నాయి. ఎనర్జీ మౌళిక వనరులు, చమురు రవాణా, చమురు రిఫైనరీలు విధ్వంసానికి బూడిదగా మారిపోయాయి. హార్మోజ్ జల సంధి కేంద్రంగా యుద్ధం కొనసాగుతున్నది. చెంప దెబ్బ కొట్టి నొప్పిగా ఉందా అంటూ ట్రంప్ జాలి పలుకులు పలుకుతున్నాడు. అంతర్జాతీయ యుద్ధ నీతి గీతాలు దాటుతున్నాడు. సందులో సడేమియా అంటూ ఇజ్రాయిల్ బాంబుల మోతలు మోగిస్తున్నది. గల్ఫ్ దేశాలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. హార్మోజ జల సంధిని మూసి వేసిన ఇరాన్ యుద్ధనీతి ప్రపంచంలో అస్థిరతను తట్టి లేపుతున్నది. ప్రపంచ దేశాలు చమురు కొరతతో హాహాకారాలు చేస్తున్నారు. ఇరాన్ తెగువ, యుద్ధ తెలివి ముందు అమెరికా/ఇజ్రాయిల్ సైనిక దాడులు వెసవెలబోతున్నాయి. యూఎస్ అత్యాధునిక ఆయుధాలు, బాంబులు, యుద్ధ విమానాలు కుప్పకూలిపోతున్నాయి.

3వ ప్రపంచ యుద్ధమే జరిగితే...!

40 రోజుల యుద్ధంతో పశ్చిమాసియాలే యుద్ధ మేఘాలు, హార్మోజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా గొలుసులు తెగిపోయాయి. తీవ్రమైన ఆర్థిక అనిశ్చితికి దారి తీస్తున్నది. ప్రముఖ జ్యోతిష్యులు నోస్ట్రడామస్ భవిష్యవాణిలో చెప్పినట్లు 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే విశ్వ మానవాళి సర్వనాశనం కావడం ఖాయంగా తోస్తున్నది. స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. వంటింటి మంటలు ఆరిపోతున్నాయి. ప్రపంచ దేశాల్లో ధరల సెగ పెరుగుతోంది. జీడీపీకి చమురు సెగ తగులుతుంది. యుద్ధ మంటలు వంటింటికి చేరాయి. గత నాలుగు ఏండ్లుగా రష్యా-ఉక్రెయిన్, దాదాపు రెండున్నరేళ్లుగా ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాలు కొనసాగుతూనే ఉన్నాయి. తన నిబంధనలతో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీసుకువచ్చి తన ఉనికిని, శక్తిని చాటుకుంటున్నది. ఏ దేశానికైనా ఆయుధ సంపత్తి కన్న పౌరుల ఐక్యత, దేశభక్తి అత్యంత ముఖ్యమని రుజువు చేస్తున్నది.

ఇప్పటికైనా అమెరికన్ ట్రంప్, ఇజ్రాయిలీ నెతన్యాహు ద్వయం యుద్ధ ముగింపుకు ముందుకు రావాలి. ఇరాన్ సహితం ఒక అడుగు వెనక్కి వేసి కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకరించాలి.ఇరువర్గాలు ఆమోదయోగ్య పరిష్కారానికి అంగీకరించాలి. అమెరికా పొగరుబోతు తను వీడాలి. చీమలు కూడా పామును బాధించగలవని తెలుసుకోవాలి. ఇజ్రాయిల్ తలపొగరు తగ్గాలి. ప్రపంచ శాంతికి ఇరుపక్షాలు ఆజ్యం పోయాలి. అంతర్జాతీయ స్థాయిలో మానవీయత బతికే ఉందని రుజువు చేయాలి. ప్రపంచంలో యుద్ధమే లేని ప్రశాంత రోజులు రావాలి. నేడు ప్రధానంగా జరుగుతున్న మూడు యుద్ధాలకు ముగింపు పలకాలని ప్రతి విశ్వ పౌరుడు కోరుకుంటున్నాడు. ట్రంప్, నెతన్యాహులకు సద్బుద్ధి కలగాలని మన ఇష్టదైవాలను వేసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# శ్రీరాంపురంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం -- చెత్త నిర్వహణలో వినూత్న ప్రయత్నం

**తడి, పొడి చెత్త వేరు చేసి సేకరణ -- ప్లాస్టిక్, పేపర్‌కు ధరలు నిర్ణయం**






**కాకినాడ జిల్లా** శ్రీరాంపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించారు. గ్రామంలో చెత్తను తగ్గించి, పరిశుభ్రతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామస్తులు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు వంటి వ్యర్థాలకు ఖరీదు నిర్ణయించి, వాటిని కొనుగోలు చేసే విధానం అమలు చేస్తున్నారు. అదేవిధంగా షాంపూ ప్యాకెట్లు, సబ్బు కవర్లు, టీ పొడి ప్యాకెట్లు వంటి ప్లాస్టిక్ వ్యర్థాలను కేజీల లెక్కన సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో చెత్త తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు కోరారు.గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఏప్రిల్ 10, 2026



# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !



ట్రంప్, నెతన్యాహులు కలిసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷- నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది.

కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

---

# పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

- ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్లు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా-మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

**ర్మూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ**

**లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది.



ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా- ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

- సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి
- స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్,ఏప్రిల్9:** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

# నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

**టెలిఅవీవ్,ఏప్రిల్9:** యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశించుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మొహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు. ఈ ఒప్పందం రాబోయే సంవత్సరాల పాటు ఇజ్రాయెల్ భద్రతను ప్రమాదంలో పడేసే ఒక సంపూర్ణ వైఫల్యం అని అభివర్ణించారు.



# అస్సాం ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ ఖాయం..
# 100 సీట్లు సాధిస్తాం: కేంద్రమంత్రి సర్బానంద

**డిబ్రూగఢ్, ఏప్రిల్ 9:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ రోజు (ఏప్రిల్ 9) జోరుగా సాగుతోంది. కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తన స్వగ్రామమైన డిబ్రూగఢ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే (బీజూ) కూటమి భారీ విజయాన్ని నమోదు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సుమారు 100 స్థానాలను కైవసం చేసుకుంటుందని సోనోవాల్ చెప్పారు. 'ఎన్నికల ప్రచారం ప్రారంభమైన మొదటి రోజు నుంచీ నేను ఇదే చెబుతున్నాను. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మా కూటమి వంద సీట్లకు పైగా గెలవడం ఖాయం' అని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం



చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు సామాజిక న్యాయాన్ని, మెరుగైన జీవన ప్రమాణాలను కోరుకుంటున్నారని, మోదీ ప్రభుత్వం ఆ దిశగా ఎంతో కృషి చేసిందని సోనోవాల్ అన్నారు. అస్సాంను అభివృద్ధి పథంలో నడిపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం కల్పించిందని, అందుకే ప్రజలు మోదీ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నారని ఆయన వివరించారు. కాగా, అస్సాంలోని మొత్తం 126 నియోజకవర్గాలకు ఈరోజు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, ఉదయం 11 గంటల సమయానికి సుమారు 39 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల మంది ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేస్తున్నారు. అస్సాంతో పాటు కేరళ, పుదుచ్చేరిలలో కూడా నేడు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉండగా, కాంగ్రెస్ తన పూర్వవైభవం కోసం గట్టిగా పోరాడుతోంది.

# తమిళనాడులో 14.59లక్షల మంది కొత్త ఓటర్లు



**చెన్నై:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5కోట్ల 73లక్షల 43వేల 291 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోనున్నారు. కాగా, రాష్ట్రంలో గత 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త ఓటర్ల సంఖ్య 34 శాతానికి పెరిగి ప్రస్తుతం 14.59లక్షల మంది తొలిసారిగా ఓటేయ్యను న్నారు. ఒకే విడతగా పోలింగ్ నిర్వహిం చేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తిచేసిన అనంతరం 5.65కో ట్ల మంది ఓటర్లతో జాబితా విడుదలైంది. ఆ తర్వాత తొలగించిన ఓటర్లలో మళ్లీ రీ వెరిఫి కేషన్ కోసం నమోదు చేసుకున్న 6.36లక్షల మందితో కలిపి మొత్తం 5.73కోట్ల మంది ఓట్లర్ల జాబితాను సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో 18 నుంచి 19యేళ్లు నిండిన కొత్త ఓటర్ల సంఖ్య గత లోక్‌సభ ఎన్నికల కంటే సుమారు 33.6 శాతానికి పెరిగినట్లు ప్రకటించారు. సర్ చర్యల వల్ల ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 5.73కోట్లకు తగ్గినప్పటికీ కొత్త ఓటర్ల సంఖ్య 1.8 శాతం నుండి 2.5శాతానికి పెరిగింది. మొత్తం ఓటు హక్కు కలిగిన 5,73,43,291 మందిలో మహిళలు 2,93,04,905, పురుష లు 2,80,30,658 కాగా, ఇతరులు 7,728 మంది ఉన్నారు.

# అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోలింగ్..

**అస్సాం :**కేరళ , పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ భారీగా నమోదవుతోంది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు బారుల ుతీరి తమ ఓటు హక్కును వినియోగిం చుకుం టున్నారు. మధ్యాహ్నం 3 గంట వరకు అస్సాంలో 75.91 శాతం, కేరళలో 62.71 శాతం, పుదుచ్చేరిలో 72.40 శాతం పోలింగ్ నమోదైంది. కేరళలో అయితే మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లలో ఏకంగా 62.71 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవడం గమనార్హం. దాంతో ఈసారి కేరళలో పోలింగ్ శాతం సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తుది ఓటింగ్ శాతం '80%' మార్కును దాటు తుందా.. లేదా..? అనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎందుకంటే 1987 తర్వాత కేరళలో పోలింగ్ ఎన్నడూ 80 శాతం దాటలేదు. ఈ క్రమంలో కేరళ ఎన్నికల ప్రధాన అధికారి రతన్ యు ఖేల్కర్ ఈసారి 85 శాతం పోలింగ్‌ను లక్ష్యంగా నిర్దేశించారు. అయితే 1960లో నమోదైన 85 శాతం పోలింగే ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో ఆల్ టైమ్ రికార్డుగా



ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ సరళిలో స్పష్టమైన పెరుగుదల కనిపి స్తోంది. పినరయి విజయన్ తొలిసారి అధికార ంలోకి వచ్చిన 2016 ఎన్నికల్లో 77 శాతం, ఆయన రెండోసారి గెలిచిన 2021లో 75 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈసారి ఉదయం నుంచే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులుతీరారు. సాధారణంగా కేరళలో పోలింగ్ శాతం పెరిగితే ఫలితాలు అనూ హ్యంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. ఈ నేపథ్యంలో పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనే దానిపై ప్రధాన పార్టీల్లో టెన్షన్ మొదలైంది. ఓటర్లలో పెరిగిన చైతన్యం, హోరాహోరీగా సాగిన ప్రచారమే ఈ భారీ ఓటింగ్‌కు కారణంగా తెలుస్తోంది.

# అక్కడ బూతులు మాట్లాడితే ఫైన్ లేదా శిక్ష-
# తిట్లే లేని తొలి గ్రామంగా గుర్తింపు

**మధ్యప్రదేశ్:** గ్రామం అంటే అందరూ కలిసి ఉండటమే కాదు అప్పుడప్పుడు చిన్న చిన్న వివాదాలు వంటివి కూడా జరుగుతుంటాయి. ఆ చిన్న వివాదాలకు బూతులు తోడైతే ఆ గొడవ పెద్దది అవుతుంది. కొన్ని సందర్భాల్లో అసభ్య పదజాలంతో కూడా గొడవలు పడుతుంటారు. కానీ ఇందుకు భిన్నంగా మధ్యప్రదేశ్‌లోని ఓ గ్రామం ఉంది. అక్కడ ప్రజలు అసలు బూతులే మాట్లాడారంట. ఒకవేళ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా లేదా శిక్షను విధిస్తారు. ఈ ప్రత్యేకతతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తో ంది. మధ్యప్రదేశ్‌లోని బురహాపూర్ జిల్లా బోర్‌సర్ రాష్ట్రంలోనే తొలి బూతు పదాల రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో సుమారు 6 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా విధించడం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామంలో ఎవరైనా బూతులు రూ.500 జరిమానా విధిస్తారు. లేకపోతే ఒక గంటపాటు గ్రామంలో శుభ్రతకు సంబంధించిన పనులు చేయాల్సి ఉంటుంది. ఈ నియమం ధనిక, పేద తేడా లేకుండా అందరికీ వర్తించేలా అమలు చేస్తున్నారు. గ్రామ



సర్పంచ్ అంతర్‌సింగ్, ఉపసర్పంచ్ వినోద్ శిందే, అలాగే నటుడు అశ్విన్ పాటిల్ కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో సంస్కారాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకోసం గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ నియమాలను పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూస్తున్నారు. గ్రామమంతా పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఫ్రీ వైఫై, లైబ్రరీతో జ్ఞాన విస్తరణకేవలం బోర్‌సర్ బూతులు రహిత గ్రామంగానే కాదు, అభివృద్ధి వైపు కూడా అడుగులు వేస్తోంది. పిల్లల నుంచి యువత వరకు అందరికీ ఉపయోగపడేలా గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేశారు. అందులో ధార్మిక గ్రంథాలు, సాధారణ జ్ఞానం పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే గ్రామంలో నాలుగు ప్రదేశాల్లో ఫ్రీ వైఫై ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. హరిత గ్రామంగా మార్చాలనే లక్ష్యంగా కూడా పెట్టుకున్నారు. అందుకోసం ప్రతి ఇంటికి పచ్చదనం అనే కార్యక్రమం కింద గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. అలాగే గ్రామంలో సేవాభావ కేంద్రం ప్రారంభించారు. దాతలు అందించిన వస్తువులను అవసరమైన వారికి అందిస్తున్నారు. మత, జాతి భేదం లేకుండా అందరూ ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ముంబయి నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాక గ్రామస్థులు గొడవలు పడటం చూశానని నటుడు అశ్విన్ పాటిల్ అన్నారు. '10 సంవత్సరాలు ముంబయిలో ఉన్నా. ఆ తర్వాత స్వగ్రామానికి వచ్చినప్పుడు చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద వివాదాలుగా మారడాన్ని చూశాం. వివాదాలను కారణం ఆ తిట్లే అని గుర్తించా. అప్పుడే నేను గ్రామ స్పరంచ్ అంతర్‌సింగ్, ఉపస్పరంచ్ వినోద్ శిందేతో సంప్రదించా. వారు ఒక సమావేశం ఏర్పాటు చేసి, అందరి సమక్షంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరూ అసభ్య పదజాలం వాడకూడదని ఉత్తర్వు జారీ చేశారు. అన్నిచోట్లా పోస్టర్లు పెట్టారు' అని అశ్విన్ పాటిల్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అశ్విన్ పాటిల్ అనేక సూచనలు చేశారని ఉప సర్పంచ్ వినోద్ శిందే అన్నారు. యువతకు ఫ్రీ ఇంటర్నెట్ అందిస్తున్నారని, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అలాగే పిల్లల కోసం లైబ్రరీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు.

# 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'

**చెన్నై:** లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపా దించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్‌నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధిని యంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాబ ా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీ తనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండా ల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరపున మాటా



డటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది."--నరేంద్ర మోదీ, ప్రధానమం త్రిజనాభా సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్? నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్ధరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికిఅడ్డురాదు." అని స్టాలిన్? అన్నారు.

# బారామతి బైపోల్స్.. తప్పుకున్న కాంగ్రెస్..
# సునేత్ర పవార్ ఏకగ్రీవం !



**ముంబై:** మహారాష్ట్రలోని బారామతి నియోజకవర్గానికి జరగాల్సిన బైపోల్ ఎన్నికల నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పుకున్నది. దీంతో ఎన్సీపీ నేత, డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎన్సీపీ నేత అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిదే. ఈ నేపథ్యంలో బారామతిలో ఏప్రిల్ 23వ తేదీన ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పుకోవడంతో.. సునేత్ర పవార్ ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. పోటీ నుంచి తప్పుకోవాలని ఎన్సీపీ నేతలు శరద్ పవార్, సుప్రియా సూలే.. కాంగ్రెస్ పార్టీని వేడుకున్నారు. జనవరిలో జరిగిన విమాన ప్రమాదంలో సునేత్ర పవార్ భర్త అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల తర్వాత డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. పవార్ కుటుంబానికి బారామతి సీటు కంచుకోట. 1991 నుంచి అజిత్ పవార్ ఆ స్థానం నుంచి విజయం సాధించారు. అంతకన్నా ముందు బారామతి సీటు నుంచి శరద్ పవార్ ప్రాతినిధ్యం వహించారు. బారామతి ఎంపీగా ప్రస్తుతం సుప్రియా సూలే కొనసాగుతున్నారు. బైపోల్స్ నామినేషన్‌కు గురువారమే చివరి రోజు. అయితే బారామతి నుంచి తమ పార్టీ అభ్యర్థి అమర్ మోరే పోటీ చేయడం లేదని మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్ తెలిపారు.

# నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు



హర్మూజ్ జలసంధి లో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ఐ+టూ) ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది. ఎప్పటికప్పుడు భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్-అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

**న్యూ ఢిల్లీ :**నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల



ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరి కతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, సహకారాన్ని అందిం చాలని ప్రధానమంత్రి పిలుపు నిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజ నాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్య మైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

## మృత్యువును జయించిన యోధుడు-యువీ ఎమోషనల్ స్టోరీ

భారత క్రికెట్ చరిత్రలో ఎందరో వీరులు ఉండవచ్చు.. కానీ మృత్యువును జయించి, మైదానంలోకి సింహంలా తిరిగివచ్చిన అసలు సిసలు పోరాట యోధుడు మాత్రం యువరాజ్ సింగ్ మాత్రమే. 2011 ప్రపంచకప్ హీరోగా దేశమంతా పండగ చేసుకుంటున్న వేళ.. యువీ మాత్రం లోలోపల ఒక భయంకరమైన శత్రువుతో యుద్ధం చేస్తున్నాడు.తాజాగా మైకేల్ వాన్ నిర్వహించిన ఒక పాడ్‌కాస్ట్‌లో యువరాజ్ సింగ్ తన క్యాన్సర్ పోరాటం గురించి పంచుకున్న హృదయ విదారక విషయాలతో కూడిన ఎమోషనల్ కథనం మీకోసం.



2011 ప్రపంచకప్.. కోట్లాది మంది భారతీయుల కల నెరవేరిన సమయం.ఆ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచి భారత్‌కు కప్ అందించిన యువరాజ్ సింగ్,ఆ సమయంలో ఎంతటి నరకాన్ని అనుభవించాడో తెలిస్తే కన్నీళ్లు ఆగవు.టోర్నీ ఆద్యంతం అలసట,వాంతులు,ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా..దేశం కోసం వాటన్నింటినీ భరిస్తూ ఆడాడు.ఆ తర్వాత టెస్టులు చేయించుకుంటే తేలింది..అది సాదాసీదా అనారోగ్యం కాదు,భయంకరమైన క్యాన్సర్ అని.రిపోర్టులు చూసిన డాక్టర్ చెప్పిన మాటలు యువీని కోలుకోలేని దెబ్బ తీశాయి. “నీ గుండె, ఊపిరితిత్తుల మధ్య ఒక పెద్ద ట్యూమర్ ఉంది. నువ్వు ఇలాగే మొండిగా క్రికెట్ ఆడితే నీకు హార్ట్ ఎటాక్ రావడం ఖాయం. ఒకవేళ నువ్వు కీమోథెరపీ చేయించుకోకపోతే.. నీకు కేవలం మూడు నుండి ఆరు నెలల సమయం మాత్రమే ఉంటుంది” అని డాక్టర్ నిర్మొహమాటంగా చెప్పేశారట. ఆ క్షణం యువరాజ్ ప్రపంచం ఒక్కసారిగా ఆగిపోయింది.ఒక క్రీడాకారుడి మొండితనం..“ఒక క్రీడాకారుడిగా మేం ఎప్పుడూ అనారోగ్యం గురించి ఆలోచించం. మా పని కేవలం దేశం కోసం ఆడటం మాత్రమే. నేను అనారోగ్యంతో ఉన్నానని అంగీకరించడానికే నాకు చాలా కాలం పట్టింది. ఆ ట్యూమర్ వల్ల నేను రోజురోజుకూ కృశించిపోతున్నా..

## గిదేం ఆట సామీ?: నువ్వు తోపువనుకుంటే తుస్సుమన్నావ్ కదా

ఐపీఎల్ 2026 సీజన్ కేకేఆర్‌కు ఏ మాత్రం కలిసిరావడం లేదు. ఆడిన మూడు మ్యాచ్ల్లోనూ వరుస పరాజయాలు పలకరించడంతో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈ నేపథ్యంలో జట్టులో ప్రక్షాళన చేయాల్సిన సమయం వచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా వేలంలో రూ.25.20 కోట్ల భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ అంచనాలను అందుకోవడంలో ఘోరంగా విఫలమయ్యాడు. గ్రీన్ ఆటతీరుపై భారత మాజీ స్పిన్నర్ మురళీ కార్తీక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అతడిని వెంటనే జట్టు నుంచి తొలగించాలని డిమాండ్ చేశాడు.గ్రీన్ వల్ల పైసా ఉపయోగం లేదు: మురళీ కార్తీక్లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు ఓ చర్చా కార్యక్రమంలో మురళీ కార్తీక్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. కామెరూన్ గ్రీన్ జట్టుకు ఓ భారంగా మారాడని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ సీజన్లో ఇప్పటివరకు ఆడిన మూడు




ఇన్నింగ్స్‌ల్లో గ్రీన్ కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడని.. బౌలింగ్లో అసలు ఓవర్లు కూడా వేయడం లేదని గుర్తు చేశారు. ఇంత భారీ మొత్తాన్ని తీసుకుంటున్న ఆటగాడు కనీసం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించలేకపోవడం కేకేఆర్‌కు పెద్ద మైనస్ పాయింట్ అని మురళీ కార్తీక్ మండిపడ్డాడు.

జట్టును విజయపథంలోకి మళ్లించడానికి మురళీ కార్తీక్ ఓ కొత్త ప్రణాళికను సూచించాడు. వైఫల్యాలతో సతమతమవుతున్న కామెరూన్ గ్రీన్‌ను పక్కనపెట్టి న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటర్ టిమ్ సీఫెర్ట్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని మురళీ కార్తీక్ సలహా ఇచ్చాడు. ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ ఓపెనర్లుగా బరిలోకి దిగితే పవర్ ప్లేలో కేకేఆర్‌కు అద్భుతమైన ఆరంభం లభిస్తుందని పేర్కొన్నాడు. గతంలో కివీస్ జట్టు ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడంలో ఈ జోడీ కీలక పాత్ర పోషించిందని, వారిద్దరికీ ఒకరి ఆటపై ఒకరికి మంచి అవగాహన ఉందని విశ్లేషించాడు. ఒకవేళ సీఫెర్ట్ కాదనుకుంటే రచిన్ రవీంద్ర లేదా రోవ్‌మన్ పావెల్ వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కోరాడు.రహానే కెప్టెన్సీపై పెరుగుతున్న ఒత్తిడి.. లక్నోతో పోరులో గెలిచేనా?కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాకుండా.. కెప్టెన్ అజింక్యా రహానే సారథ్యంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత మ్యాచ్‌లో టాస్ గెలిచిన తర్వాత పిచ్ పరిస్థితులను సరిగ్గా అంచనా వేయడంలో రహానే విఫలమయ్యాడని, వర్షం కారణంగా తేమగా ఉన్న వికెట్‌పై తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడం అతిపెద్ద తప్పిదమని క్రికెట్ పండితులు అభిప్రాయపడుతున్నారు.

## దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ప్రకటించింది

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ప్రకటించింది జనవరి-మార్చి కాలానికి కంపెనీ ఏకీకృత నికర లాభం గత ఏడాదితో పోలిస్తే 12 శాతానికి పైగా పెరిగింది. ఏకంగా 13,718 కోట్ల రూపాయలకు చేరుకుంది. సంస్థ రోజువారీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం కూడా 10 శాతం మేర వృద్ధిని నమోదు చేసింది. దీని విలువ 70,698 కోట్ల రూపాయలుగా లెక్క కట్టింది.ఈ త్రైమాసికంలో ప్రతి షేరుకు కూడా 31 రూపాయల ఫైనల్ డివిడెండ్ మొత్తాన్ని చెల్లించాలని టీసీఎస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై ఏకగ్రీవంగా ఆమోదించారు. చివరి త్రైమాసికంలో టీసీఎస్ మూడు భారీ డీల్‌లను కుదుర్చుకుంది. వీటి మొత్తం కాంట్రాక్ట్ విలువ 12 బిలియన్ డాలర్లకు పైమాటే. మొదటి నుంచీ అనుసరిస్తూ వస్తోన్న 5- పిల్లర్ ఫార్ములా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు.. ఈ మెగా డీల్స్ కుదరడానికి కారణం అయ్యాయని టీసీఎస్ తెలిపింది.బిల్డ్-పార్ట్‌నర్-అక్వైర్ విధానంలో పెట్టుబడులను విస్తరించింది




టీసీఎస్. త్రైమాసిక ప్రాతిపదికన ఆదాయం 5.4 శాతంపెరిగింది. ఆపరేటింగ్ మార్జిన్ 25.3 శాతానికి చేరి, 10 బేసిస్ పాయింట్ల వృద్ధిని సాధించింది. యూరప్ లో 6.1, యూకేలో 2.4 శాతం వృద్ధిని అందుకుంది. ఈ ఫలితాలపై టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కే. కృతివాసన్ మాట్లాడారు. రికార్డు స్థాయిలో 12 బిలియన్ డాలర్ల టోటల్ కాంట్రాక్ట్ వ్యాల్యూ (టీసీవీ) కూడిన త్రైమాసికం వృద్ధిని నమోదు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ అంచనాలకు అనుగుణంగా వృద్ధి రేటును అందుకోవడం ప్రోత్సాహకరంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆర్థిక అనిశ్చితి, ఏఐ విస్తరణ వంటి పరిణామాలకు అనుగుణంగా కంపెనీ తమను తాము ఎప్పటికప్పుడు తీర్చిదిద్దుకుంటూ వచ్చామని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వార్షిక ఆదాయం 2.3 బిలియన్లను అధిగమించినట్లు టీసీఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్తీ సుబ్రహ్మణ్యం తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లాభాల స్వీకరణ అనేది అత్యంత కీలకంగా ఉండబోతోందని అన్నారు. నాలుగో త్రైమాసికంలో ఏఐ సొల్యూషన్స్ విస్తరణను వేగవంతం చేశామని వివరించారు. టీసీఎస్ ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫార్మేషన్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ మోడర్నైజేషన్ వంటి కొత్త సెగ్మెంట్లల్లో బలమైన డీల్ మొమెంటం కనిపించింది.హైపర్‌వాల్ట్ ఇన్వెస్టిమెంట్లు, ఏపెన్ ఏఐ, ఏఎండీ, ఏబీబీ వంటి సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించాయవి. ఈ పరిణామాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్ టీసీఎస్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసినట్టయిందని టీసీఎస్ పేర్కొంది.

## సృష్టికర్త ఇతడే చిన్న 'హైఫన్'తో దొరికిపోయాడే..



బిట్‌కాయిన్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గమనాన్ని మార్చిన ఒక డిజిటల్ అద్భుతం. దీని వెనుక ఉన్న మేధావి 'సతోషి నకమోటో' ఎవరనేది గత 17 ఏళ్లుగా ప్రపంచానికి ఒక అంతుచిక్కని మిస్టరీ. అయితే, ఏప్రిల్ 2026లో వెలువడిన ఒక సంచలన దర్యాప్తు నివేదిక ఈ రహస్యంపై మునుపెన్నడూ లేని విధంగా కాంతిని ప్రసరింపజేసింది. దాదాపు 1.3 లక్షల ఈమెయిల్‌లు, కోర్టు రికార్డులను జల్లెడ పట్టిన విలేఖరులు.. ఈ రహస్యానికి కేంద్ర బిందువు 55 ఏళ్ల బ్రిటీష్ క్రిప్టోగ్రాఫర్ ఆడమ్ బ్యాక్ అని వేలెత్తి చూపిస్తున్నారు.బిట్‌కాయిన్ సృష్టికర్త ఎవరన్న దానిపై ప్రపంచవ్యాప్తంగా వందల మంది పేర్లు వినిపించాయి. కానీ, ప్రముఖ విలేఖరులు జాన్ కారీరౌ, డైలాన్ ఫ్రీడ్‌మాన్ ఒక ఏడాది పాటు సుమారు 1.3 లక్షల ఈమెయిల్లు, కోర్టు రికార్డులను జల్లెడ పట్టి ఒక పేరును ఖరారు చేశారు. ఆయనే 55 ఏళ్ల బ్రిటీష్ క్రిప్టోగ్రాఫర్ ఆడమ్ బ్యాక్. ఆయనే సతోషి అని చెప్పడానికి వారు బలమైన కారణాలను చూపిస్తున్నారు.ఈ దర్యాప్తులో అత్యంత వింతైన విషయం 'భాషా విశ్లేషణ'. సాధారణంగా మనందరికీ రాసేటప్పుడు కొన్ని అలవాట్లు ఉంటాయి. సతోషి రాసిన రాతల్లో కొన్ని అసాధారణమైన తప్పులు (ఉదాహరణకు అనవసరంగా హైఫన్లు వాడటం, 'ఫ్రీంశీ' అనే పదంతో వాక్యాన్ని ముగించడం) ఉండేవి. ూ× సాయంతో 620 మంది నిపుణుల రాతలను పరిశీలించగా.. సతోషి చేసిన 325 హైఫన్ తప్పుల్లో 67 తప్పులు అచ్చం ఆడమ్ బ్యాక్ రాతల్లోనూ కనిపించాయి. ఇది యాదృచ్ఛికం కాదని, అది ఆయన 'భాషా వేలిముద్ర' అని విలేఖరులు తేల్చేశారు.బిట్‌కాయిన్ 2008లో పుట్టింది. కానీ, దానికి కావాల్సిన 'హాష్‌క్యాష్' అనే టెక్నాలజీని 1997లోనే ఆడమ్ బ్యాక్ కనుగొన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏవిటంటే.. 1997 నుండి 1999 మధ్యలోనే బ్యాక్ ఒక డిజిటల్ కరెన్సీకి ఉండాల్సిన ఐదు ప్రధాన లక్షణాలను వివరించారు. సరిగ్గా పదేళ్ల తర్వాత బిట్‌కాయిన్ అవే ఐదు లక్షణాలతో బయటకు వచ్చింది. అంటే బిట్‌కాయిన్ పుట్టక ముందే దాని పునాదిని బ్యాక్ సిద్ధం చేశారన్నమాట.మాటలో పొరపాటు.. మనసులో ఉన్నది బయటపడిందా?జనవరి 2026లో ఎల్ సాల్వడార్‌లో జరిగిన ఒక చర్చలో విలేఖరులు ఆడమ్ బ్యాక్‌ను నేరుగా ప్రశ్నించారు. గతంలో సతోషి ఒకచోట “నేను మాటల కంటే కోడింగ్‌లో దిట్టను” అని రాశారు. ఆ మాటను విలేఖరులు గుర్తు చేసినప్పుడు.. బ్యాక్ వెంటనే స్పందిస్తూ “నేను కూడా మాటలతో అంతగా మంచివాడిని కాను” అని బదులిచ్చారు. సతోషి శైలిలోనే ఆయన సమాధానం ఇవ్వడం చూసి, అక్కడ ఉన్నవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఇది పొరపాటున ఆయన నోటి నుంచి వచ్చిన నిజామని ఇన్వెస్టిగేటర్లు భావిస్తున్నారు.2008లో బిట్‌కాయిన్ గురించి నెట్టింట రచ్చ జరుగుతున్నప్పుడు, అంతకుముందు అన్ని చర్చల్లో వేలు పెట్టిన ఆడమ్ బ్యాక్ మాత్రం ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. కట్ చేస్తే.. సతోషి 2011 ఏప్రిల్ 26న మాయమైపోయారు. ఆయన అదృశ్యమైన ఆరు వారాల తర్వాతే బ్యాక్ మళ్ళీ బిట్‌కాయిన్ గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. అంటే సతోషి వెళ్ళిపోయాకే, బ్యాక్ తన బలపడుతోంది.

## ఢిల్లీ-గుజరాత్ మ్యాచ్ ఫిక్స్ అయ్యిందా ఆ రెండు బాల్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంత ఆదరణ పెరుగుతోందో, అంతే స్థాయిలో వివాదాలు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా గెలవాల్సిన మ్యాచ్ లు ఓడిపోతున్న జట్లు, అందులో ఆటగాళ్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈసారి ఐపీఎల్ గుజరాత్ టైటాన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో చోటు చేసుకున్న పరిణామాలు కూడా అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయి.

ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ జట్టు శుభ్ మన్ గిల్ 70 పరుగులు, జోస్ బట్లర్ 52 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ లతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 210 రన్స్ చేసింది. తద్వారా ఢిల్లీ క్యాపిటల్స్ ముందు గౌరవ ప్రదమైన 211 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఈ టార్గెట్ ను ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్ 92 పరుగుల ఇన్నింగ్స్ తో లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది.




కానీ ఢిల్లీ క్యాపిటల్స్ 134 రన్స్ కే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు డేవిడ్ మిల్లర్ చేతి గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరగడం, తిరిగి చివర్లో గ్రౌండ్ లో అడుగుపెట్టి మ్యాచ్ గెలిపించేందుకు ప్రయత్నించడం ఆకట్టుకున్నాయి. అయితే చివరి ఓవర్లో చోటు చేసుకున్న పరిణామాలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇందులో మిల్లర్ లాంగ్-ఆఫ్ వైపు కొట్టిన షాట్ సరిగ్గా బౌండరీ మీద పడింది, అది ఫోరా లేక సెక్సా అనేది స్పష్టం కాకముందే రీప్లే చూపించకుండానే అంపైర్ హడావిడిగా దాన్ని ఫోర్‌గా ప్రకటించాడు.

## కిల్లర్ మిల్లర్.. గాయాన్ని సైతం లెక్కచేయని మొండిధైర్యం

డేవిడ్ మిల్లర్ వికెట్ల మధ్య దూకుడుగా పరుగులు తీస్తున్నప్పుడు తన చేతికి గాయం అయినట్లు కనిపించింది. అంతకుముందు ఫీల్డింగ్ సమయంలో బంతిని అందుకునేందుకు డైవ్స్ చేశాడు. అప్పుడు గాయపడ్డా ఫీల్డింగ్ కొనసాగించాడు. 13వ ఓవర్‌లో మిల్లర్ గ్లోవ్స్ తీసి, బొటనవేలును పట్టుకుని అసౌకర్యంగా కనిపించాడు. నొప్పితో విలవిల్లాడాడు. రన్ తీసే క్రమంలో క్రీజ్ చేరుకోవడానికి డైవ్ చేశాడు. దీంతో బొటనవేలికి దెబ్బ తగిలింది.

మిల్లర్ వెనుదిరిగిన వెంటనే అక్షర్ పటేల్ బ్యాటింగ్‌కు దిగాడు. ఛేజింగ్ లో ట్రిస్టన్ స్టబ్స్ అవుట్ అయిన తర్వాత డేవిడ్ మిల్లర్ మళ్లీ బ్యాటింగ్ కు దిగాడు. గాయంతో ఇబ్బంది పడుతూనే ఛేజింగ్‌ను కొనసాగించాడు. 16.4 ఓవర్ల వద్ద ఢిల్లీ స్కోరు 161/5 వద్ద ఉన్నప్పుడు గెలవడానికి 20 బంతుల్లో 50 పరుగులు అవసరమైన అత్యంత కీలకమైన సమయంలో అతను కేఎల్ రాహుల్‌తో కలిసి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.




స్కోర్ సమం చేయడానికి ఒక పరుగు చేస్తే చాలనుకునే సమయంలో ఇన్నింగ్ చివరి బంతిని ఎదుర్కొన్నాడు డేవిడ్ మిల్లర్. ప్రసిద్ధ్ వేసిన ఓవర్ అది. స్లోయర్ బౌన్సర్ గా వేసిన ఆ డెలివరీని షాట్ ఆడబోయాడు గానీ బంతి తగల్లేదు. అది నేరుగా వికెట్ కీపర్ జోస్ బట్లర్ చేతిలో వాలింది. అయినప్పటికీ పరుగు తీయడానికి ప్రయత్నించాడు. నాన్ స్ట్రైకింగ్ ఎండ్ వైపు నుంచి కుల్ దీప్ యాదవ్ సకాలంలో క్రీజ్ కు చేరుకోలేకపోయాడు. ఈ లోపే బట్లర్ వికెట్లను గిరాటేయడంతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి పరిపూర్ణమైంది.

గాయంతో ఇబ్బంది పడుతూ బ్యాటింగ్ చేసిన డేవిడ్ మిల్లర్ ను గుజరాత్ కేప్టెన్ శుభ్ మన్ గిల్, సిరాజ్, జోస్ బట్లర్, కగిసొ రబడ, ఇతర ప్లేయర్లందరూ ఓదార్చడం కనిపించింది. అసాధారణ ఇన్నింగ్ ఆడినందుకు భుజం

## టాస్ గెలిచిన లక్నో.. గ్రీన్ మెరుపులు చూస్తామా..

పంతొమ్మిదో సీజన్‌లో బోణీ కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ సొంత మైదానంలో మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. వర్ష సూచన భయాల నడుమ లక్నో సూపర్ జెయింట్స్‌తో కోల్‌కతా తలపడుతోంది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ తీసుకున్నాడు. గత మూడు మ్యాచుల్లో టాపార్డర్ వైఫల్యంతో కుదేలైన కేకేఆర్ ఈసారి భారీ స్కోర్‌తో ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేయాలని భావిస్తోంది. తీవ్రంగా నిరాశపరుస్తున్న కామెరూన్ గ్రీన్ ఈ మ్యాచ్‌లో సత్తా చాటాలనే కసితో ఉన్నాడు.

మినీ వేలంలో రికార్డు ధర పలికిన కామెరూన్ గ్రీన్ వైఫల్యం కోల్‌కతా నైట్ రైడర్స్‌ను వేధిస్తోంది. మూడు మ్యాచుల్లో తేలిపోయిన గ్రీన్.. లక్నోపై చెలరేగాలని యాజమాన్యం



భావిస్తోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి లక్నోతో ఆడుతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.ఆరంభ మ్యాచ్‌లో 220 కొట్టినా ముంబై ఇండియన్స్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓడింది కోల్‌కతా. సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ల విజృంభణతో 161 పరుగులకే ఆలౌటైన కేకేఆర్ రెండో ఓటమి చవి చూసింది. మూడో మ్యాచ్ వర్షార్పణం కావడంతో పంజాబ్ కింగ్స్‌తో పాటు ఒక పాయింట్ పంచుకుంది అజింక్యా రహానే జట్టు.కోల్‌కతా తుది జట్టు : అజింక్యా రహానే(కెప్టెన్), ఫిన్ అలెన్, కామెరూన్ గ్రీన్, రఘువంశీ(వికెట్ కీపర్), రింకూ సింగ్, రొవ్‌మన్ పావెల్, రమన్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, నవ్‌దీప్ సైనీ, కార్తిక్ త్యాగి.ఇంప్యాక్ట్ సబ్స్ -- మనీశ్ పాండే, వైభవ్ అరోరా, తేజస్వీ దహియా, రాహుల్ త్రిపాఠి, టిమ్ సీఫర్ట్.లక్నో తుది జట్టు : మిచెల్ మార్ష్, ఎడెన్ మర్క్‌రమ్, రిషభ్ పంత్(కెప్టెన్, వికెట్ కీపర్), పూరన్, సమద్, ముకుల్ చౌదరీ, మనిమరన్ సిద్ధార్థ్, అవేశ్ ఖాన్, షమీ, రథీ, ప్రిన్స్ యాదవ్.

## భారత తొలితరం క్రికెటర్ కన్నుమూత.. కెరీర్ ఘనతలివే

భారత తొలితరం క్రికెటర్ సీడీ గోపినాథ్ కన్నుమూశాడు. 1952లో టీమిండియా తొలి టెస్టు గెలిచిన పదకొండు మందిలో ఒకడైన గోపిపాథ్ 96 ఏళ్ల వయసులో ప్రాణాలు విడిచాడు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న ఆయన చెన్నై అడయార్‌లోని తన కూతురి నివాసంలో మరణించాడు. గోపినాథ్ మృతితో భారత క్రికెట్‌లో విషాదం నెలకొంది.ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నిలకడగా రాణించి భారత జట్టుకు ఎంపికైన గోపినాథ్ విధ్వంసక ఆటగాడిగా పేరొందాడు. వీడ్కోలు అనంతరం ఆయన మేనేజర్, జాతీయ సెలెక్టర్‌గా సేవలందించాడు. భారత దిగ్గజాల్లో ఒకడైన గోపినాథ్ మరణించడంతో చంద్రకాంత్ పటన్‌కార్(95



ఏళ్లు) ప్రస్తుతానికి ప్రాణాలతో ఉన్న అతిపెద్ద వయస్కుడైన క్రికెటర్‌గా గుర్తింపు సాధించాడు.అరంగేట్రంలోనే అదుర్స్ తమిళనాడుకు చెందిన సీడీ గోపినాథ్ 1939, మార్చి 1వ తేదిన జన్మించాడు. 83 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన ఆయన ఇంగ్లండ్‌పై అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన అతడు తొలి ఇన్నింగ్స్‌లో అర్ధ శతకంతో, రెండో ఇన్నింగ్స్‌లో 42 పరుగులతో మెరిశాడు. దాంతో, భారత్ ఆ మ్యాచ్‌ను డ్రా చేసుకోగలిగింది.

1952లో చెన్నైలో జరిగిన టెస్టులో భారత జట్టు సుదీర్ఘ ఫార్మాట్‌లో తొలి విజయం నమోదు చేసింది. ఆస్ట్రేలియాతో చివరి మ్యాచ్ ఆడిన గోపినాథ్.. మొత్తంగా ఎనిమిది టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 12 ఇన్నింగ్స్‌ల్లో 242 పరుగులు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 42.16 సగటుతో 4,259 రన్స్ సాధించాడు.

## మూడు నెలలే బతుకుతావని డాక్టర్లు చెప్పారు.. క్రికెట్ కోసం చనిపోవాలనుకున్నా..

భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కెరీర్‌లో క్యాన్సర్‌ను జయించాడని మనకు తెలిసిందే. 2011 వన్డే ప్రపంచకప్‌లో నెత్తురొడ్డుతూనే భారత్‌ను గెలిపించిన యువీ.. మృత్యుంజయుడిలా ఈ మహమ్మారి నుంచి బయటపడ్డాడు. మ్యాచ్ విజేతగా టీమిండియాను ఎన్నోసార్లు ఒడ్డున పడేసిన ఈ దిగ్గజ ఆటగాడు ప్రస్తుతం యువ ఆటగాళ్లకు బ్యాటింగ్ మెలకువలు నేర్పుతూ బిజీగా ఉంటున్నాడు. అయితే.. ఒకానొక దశలో అతడు మూడు నుంచి ఆరు నెలలకు మించి బతకడని వైద్యులు తేల్చి చెప్పారట. ఈ విషయాన్ని 'ది ఓవర్‌ల్యాప్ క్రికెట్' షోలో



పంచుకున్న యువరాజ్ తన క్యాన్సర్ ప్రయాణంలోని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.స్వదేశంలో జరిగిన 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై క్రీజునంటుకున్న యువీ నొప్పిని భరిస్తూ నెత్తురు కక్కుతూనే జట్టును గెలిపించాడు. వరల్డ్‌కప్ అనంతరం భారత జట్టు విదేశీ పర్యటనలకు సిద్ధమైన వేళ తనకు క్యాన్సర్ ఉందనే విషయం అతడికి తెలిసింది. టెస్టు జట్టుకు ఎంపికైన సంతోషాన్ని తనకు లేకుండా పోయిందని ది ఓవర్‌ల్యాప్ క్రికెట్ షోలో మైఖేల్ వాన్‌తో యూవీ చెప్పాడు.

'కెరీర్ అత్యుత్తమ దశలోనే నేను ఒక్కసారిగా గుంతలో పడిపోయాను. భారత జట్టు వెస్టిండీస్, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అప్పుడు ఢిల్లీలో ఉన్నాను.

# రూ.౮౦౦ కోట్ల భారీ బడ్జెట్‌తో 'రాకా'... అల్లు అర్జున్‌తో పాటు మిగతా వారికి రెమ్యునరేషన్ ఎంతంటే..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ -- స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'రాకా' సినిమా ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచి హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ చిత్రానికి సంబంధించిన భారీ పారితోషికాలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ.800 నుంచి 900 కోట్ల వరకు ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రానికి సంబంధించిన పారితోషికాలు కూడా ఇప్పుడు పెద్ద చర్చగా మారాయి. హీరో అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్ కోసం రూ.175 కోట్ల రెమ్యునరేషన్‌తో పాటు లాభాల్లో 15 శాతం వాటాను తీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా విజయవంతమైతే ఆయన మొత్తం సంపాదన రూ.300 కోట్లకు పైగా వెళ్లే అవకాశముందని విశ్లేషణలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు అట్లీ కూడా తన స్థాయికి తగ్గట్టుగా భారీ పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 'జవాన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయానంతరం ఆయన ఈ సినిమాకు దాదాపు రూ.100 కోట్ల వరకు డిమాండ్ చేసినట్లు టాక్. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఆమెకు రూ.20 నుంచి 25 కోట్ల వరకు పారితోషికం అందుతున్నట్లు తెలుస్తోంది. అలాగే నేషనల్ క్రష్‌గా గుర్తింపు పొందిన రష్మిక మందన్న ఈ సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుండటం విశేషం. ఈ పాత్ర కోసం ఆమెకు రూ.5 నుంచి 7 కోట్ల వరకు పారితోషికం అందుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ తారాగణం, హై టెక్నికల్ వాల్యూస్, అట్లీ స్టైల్ మాస్ ఎలిమెంట్స్ అన్నీ కలిపి 'రాకా'ను ఒక విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ లుక్‌తోనే భారీ అంచనాలు పెంచుకున్న ఈ చిత్రం విడుదలకు ముందే ఇండస్ట్రీలో రికార్డుల చర్చ మొదలైంది. విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా చూస్తే, అల్లు అర్జున్ -- అట్లీ కాంబోలో రాబోతున్న 'రాకా' సినిమా భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలవబోతోందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




## చిరంజీవి విశ్వంభర కొత్త విడుదల తేదీ ఫైనల్.. ఈ సారైనా వర్కవుట్ అయ్యేనా..




టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో నటిస్తోన్న సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చాలా కాలం క్రితమే సెట్స్‌పైకి వెళ్లిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా..? అని ఎదురుచూస్తున్న అభిమానులను సరైన అప్‌డేట్స్ లేక ఏదో ఒక కారణం నిరాశపరుస్తూ వస్తోంది. తాజాగా వారి కోసం కొత్త వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. విశ్వంభర చిత్రాన్ని జులై 10న విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్ . ఇప్పటికే పలు రకాల తేదీలు తెరపైకి రావడంతో అధికారిక ప్రకటన ఎప్పుడొస్తుందా అని చూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. విశ్వంభర చాలా కాలంగా ఆలస్యమవుతూ వస్తున్న నేపథ్యంలో మేకర్స్ వీడియో కంటెంట్‌తో రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ చేస్తే ప్రేక్షకుల మైండ్స్‌లో బలంగా గుర్తుండిపోతుందని పలువురు నెటిజన్లు, మూవీ లవర్స్ అభిప్రాయ ం డుతున్నారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కి స్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభరలో చిరంజీవి, బాలీవుడ్ భామ మౌనీ రాయ్‌పై స్పెషల్ సాంగ్ ఉండబోతుందని తెలిసిందే.

## రొమాంచికం టైటిల్ ఫిక్స్ చేసిన సందీప్ రెడ్డి వంగా టీం.. క్రేజీ న్యూస్ ఇదే..



టాలీవుడ్ లీడింగ్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు సందీప్ రెడ్డి వంగా. ఈ స్టార్ డైరెక్టర్ మరో వైపు నిర్మాత అని కూడా ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సందీప్ రెడ్డి వంగా నిర్మించే సినిమాలకు హోం బ్యానర్ భద్రకాళి పిక్చర్స్ నేతృత్వం వహిస్తుంది. సందీప్ రెడ్డి వంగా తన ప్రొడక్షన్ వెంచర్స్‌ను కొత్త సినిమాతో మరింత విస్తరింప జేసే ప్లాన్‌లో బిజీగా ఉన్నాడు. సందీప్ రెడ్డి సపోర్ట్‌తో డెబ్యూ దర్శకుడిని పరిచయం చేస్తూ కొత్త సినిమా రాబోతుంది.

ఈ చిత్రానికి రొమాంచికం అనే టైటిల్‌ను కూడా ఫైనల్ చేశారు. డెబ్యూ డైరెక్టర్ వేణు ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నాడు. ఇంతకీ ఈ సినిమాలో హీరో ఎవరో తెలుసా..? సుమంత్ ప్రభాస్. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా మొదలైనట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సందీప్ రెడ్డి వంగా వెంచర్‌లో సినిమా వస్తుండటంతో అంచనాలు కూడా భారీగానే నెలకొన్నాయి. బలమైన కథ, కథనంతో ప్రేక్షకులను కుర్చీలకు కట్టిపడేసే టాలెంట్ సందీప్ రెడ్డి వంగా సొంతమనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి డైరెక్టర్ సహకారంతో యువ హీరోతో కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ రాబోయే ఈ సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. మరి సందీప్ రెడ్డి వంగా టీం ఎలాంటి స్టోరీని తెరపైకి తీసుకురాబోతుందనేది ఆసక్తికరంగా మారింది.

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లికి ముహూర్తం ఖరారు.. లగ్నపత్రిక వేడుక ఫోటోలు వైరల్

టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె కావ్య రెడ్డితో ఆయన వివాహం నిశ్చయమైంది. రీసెంట్‌గా ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ జంటకు సంబంధించిన 'లగ్నపత్రిక' వేడుక ఘనంగా జరిగింది. అత్యంత సన్నిహితులు, బంధువుల మధ్య జరిగిన ఈ కార్యక్రమం చాలా సాదాసీదాగా, కానీ ఆనందోత్సాహాల మధ్య పూర్తయ్యింది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సాయి శ్రీనివాస్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి వెంటనే వైరల్ అయ్యాయి. ఫోటోలలో సాయి శ్రీనివాస్ హ్యాపీగా, క్యూట్ లుక్స్‌తో కనిపించగా, కావ్య రెడ్డి కూడా సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకుంది. ఈ జంట చూడముచ్చటగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ లగ్నపత్రిక వేడుకలోనే పెళ్లి ముహూర్తాన్ని ఏప్రిల్ 29గా ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పెళ్లి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు సిద్ధమవుతున్నారు. టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహానికి హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సినిమాల విషయానికి వస్తే, సాయి శ్రీనివాస్ 'అల్లుడు శ్రీను' చిత్రంతో ఇండస్ట్రీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి, తన స్టైల్, యాక్షన్ సన్నివేశాలతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఆయన సినిమాలు హిందీ డబ్బింగ్‌లో కూడా మంచి వ్యూస్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయి. గత ఏడాది ఆయన చేసిన సినిమాలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రస్తుతం కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా హైందవ అనే అడ్వెంచర్ థ్రిల్లర్‌పై మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని దర్శకుడు లుధీర్ బైరెడ్డి తెరకెక్కిస్తున్నారు.



ఒకవైపు కెరీర్‌లో సక్సెస్‌ను ఆస్వాదిస్తూ, మరోవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త దశలోకి అడుగుపెడుతున్న సాయి శ్రీనివాస్... తన అభిమానులకు డబుల్ గుడ్ న్యూస్ అందించాడు. త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్న ఈ జంటకు అభిమానులు ముందుగానే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సాయి శ్రీనివాస్ వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉండాలని, సాధించాలని కోరుకుంటున్నారు.

# అక్కినేని ఫ్యామిలీ చిత్రానికి బెస్ట్ విషెస్ అందించిన సమంత.. మూవీ బ్లాక్ బస్టర్ అంటూ కామెంట్

టాలీవుడ్‌లో బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన డెకాయిట్ సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రాన్ని కొత్త దర్శకుడు షానియల్ డియో రూపొందిస్తున్నారు. ఏప్రిల్ 10న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్లు, ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో 'డెకాయిట్' గురించే చర్చ నడుస్తోంది. చిత్ర బృందం కూడా దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో స్టార్ హీరోయిన్ సమంత ఈ సినిమాకు తన బెస్ట్ విషెస్ తెలియజేయడం విశేషంగా మారింది. సోషల్ మీడియా వేదికగా ఆమె నిర్మాత సుప్రియ యార్లగడ్డను ఉద్దేశిస్తూ భావోద్వేగపూర్వకంగా పోస్ట్ పెట్టింది. సుప్రియ... నీ కృషి, పట్టుదల, సినిమాపై నీ అంకితభావాన్ని నేను దగ్గరగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయం కోసం నువ్వు అర్హురాలు. దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ నీకు ఉండాలి. 'డెకాయిట్' టీమ్‌కు, అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌లకు నా అభినందనలు" అంటూ సమంత తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పేర్కొంది. ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా అక్కినేని కుటుంబానికి చెందిన ప్రాజెక్ట్‌కు సమంత శుభాకాంక్షలు తెలపడం నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో నాగచైతన్యతో వివాహ బంధంలో ఉన్న సమంత, తర్వాత విడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ప్రొఫెషనల్‌గా ఇలా స్పందించడం ప్రశంసలు అందుకుంటోంది. ఇక సినిమా విషయానికొస్తే, 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తుండగా, యస్.యస్ క్రియేషన్స్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.



## రాకాలో ద్విపాత్రాభినయం మలుపు?.. అల్లు అర్జున్ రూపం వెనుక భారీ రహస్యం



అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణే ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. "పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి" అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాల ున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక తెలుస్తోంది.

## డైరెక్టర్ బాబీ పవన్ కల్యాణ్‌ను కలిసింది అందుకేనా..



వాల్తేరు వీరయ్య సినిమాతో చిరంజీవి, బాబీ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోలో మరో సినిమా కూడా రాబోతుండగా అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీ పూజా కార్యక్రమం త్వరలోనే జరుగనున్నట్టు సమాచారం. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి పవన్ కల్యాణ్ ముఖ్యఅతిథిగా రాబోతున్నాడట. డైరెక్టర్ బాబీ రీసెంట్‌గా పవన్ కల్యాణ్‌ను కలిసిన ఫొటోలను నెట్టింట షేర్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎందుకు కలిశాడనేది క్లారిటీ లేకపోవడంతో ఈ ఇద్దరూ కలిసి మళ్లీ సినిమా చేయబోతున్నారా..? అందుకోసమేనా ఈ మీటింగ్ అని అంతా చర్చించుకుంటున్నారు. లేటెస్ట్‌గా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న కథనాల కల్యాణ్‌ను కలిసింది.

# ఉత్తమ నటుడిగా నాగ చైతన్య... రష్మికకు బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ (×చీజూ) అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ×చీజూలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. తెలంగాణ పర్యాటకంహీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత పాల్గొననున్నారు.




Edited, Printed, Published and Owned by Padakanti Venkateshwarlu, Printed at Sri Kanaka Mahalakshmi Web Offset, 39-33-86/3, Plot No. Mig-137, Madhava Dhara, Vuda Colony, Visakhapatnam -530018, Andhra Pradesh. Published At 49-14-16, Beside Ramakrishna Printers, 2nd Floor, Lalitha Nagar, Visakhapatnam-530016, Andhra Pradesh. Editor: Padakanti Venkateshwarlu, (RNI: APTEL/2013/50107). E-Mail: News9TeluguDailyAp@gmail.com. Cell 8331888861.